# వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 14 అక్టోబర్ 2025 | 16 పేజీలు







## చరిత్రలో నిలిచేలా

# మేడారం..

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర అభివృద్ధి పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.ఆదివాసి సాంప్రదాయాలను గౌరవిస్తూ, ఆదివాసీ పూజారుల సలహాలు సూచనలతో గద్దెల ప్రాంతం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కదిలింది. ఈ క్రమంలో మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించేందుకు మంత్రి పొంగులేటి మేడారం కదిలారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు సోమవారం హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ వచ్చారు. వారికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మేడారం అభివృద్ధి పనులపై మంత్రుల ఫోకస్
- రూ.251 కోట్లతో సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి
- శాశ్వత అభివృద్ధి పనులతో భక్తుల రాక
- పెరుగుతుందన్న మంత్రి పొంగులేటి..
- మేడారం ప్రాముఖ్యత ప్రపంచం నలుమూలల చాటాలన్న మంత్రి సీతక్క


2లో





మేడారం పర్యటనకు మంత్రి కొండ సురేఖ దూరం

## కలెక్టరేట్‌లో కామాంధుడు..!



- తోటి మహిళా ఉద్యోగిని వేధించిన ఘనుడు
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
- కేసు నమోదు చేసిన సుబేధారి పోలీసులు

పవిత్రమైన ప్రభుత్వం ఉద్యోగంలో ఉండి తోటి మహిళా ఉద్యోగిని వేధించిన ఘటనలో ఓ కామాందుడిపై స్థానిక సుబేధారి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. సుబేధారి ఇన్స్పెక్టర్ ఎ. రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కలెక్టరేట్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ కొన్నేళ్లుగా కార్యాలయంలో పని చేసే మహిళా సిబ్బందిపై ఇర్ఫాన్ లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు ఉద్యోగిని పిర్యాదు చేసింది.

వరంగల్ క్రైం, ప్రభాతవార్త

2లో



## భూ పరిహారం డిపాజిట్ చేయాలి.. కలెక్టర్ స్నేహ శబరీష్..

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూముల అంశంపై కలెక్టర్‌తో సమావేశమైన ఎన్‌హెచ్ అధికారులు

2లో



## నాణ్యమైన విద్యుత్ సరఫరా..

సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

2లో

## క్రీడలు నైతిక విలువలను పెంపొందిస్తాయి : కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.



2లో

# చరిత్రలో నిలిచేలా మేడారం అభివృద్ధి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మేడారం అభివృద్ధి పనులపై మంత్రుల ఫోకస్**

**రూ.251 కోట్లతో సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి**

**శాశ్వత అభివృద్ధి పనులతో భక్తుల రాక పెరుగుతుందన్న మంత్రి పొంగులేటి.. మేడారం ప్రాముఖ్యత ప్రపంచం నలుమూలల చాటాలన్న మంత్రి సీతక్క**

**మంత్రి పొంగులేటి నిరంతరం జాతర పనులను పర్యవేక్షించడం అభినందనీయమన్న ఎంపీ బలరాం**

**మేడారం పర్యటనకు మంత్రి కొండ సురేఖ దూరం**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర అభివృద్ధి పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఆదివాసి సాంప్రదాయాలను గౌరవిస్తూ, ఆదివాసీ పూజారుల సలహాలు సూచనలతో గద్దెల ప్రాంతం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కదిలింది. ఈ క్రమంలో మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించేందుకు మంత్రి పొంగులేటి మేడారం కదిలారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంకు సోమవారం హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ వచ్చారు. వారికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

### గద్దెల విస్తరణ పనులు పరిశీలించిన మంత్రి పొంగులేటి.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారంలో సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. మునుపెన్నడూ లేని విధంగా మంత్రి సీతక్క చొరవతో సీఎం రేవంత్ రెడ్డిసమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలవేల్పులుగా పూజిస్తారని, దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని అన్నారు. మేడారం అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. 2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి



అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.

### సమ్మక్క సారలమ్మ ప్రాముఖ్యత ప్రపంచం నలుమూలల చాటాలి. మంత్రి సీతక్క.

మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణ బాధ్యతను జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తితో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని, మేడారం సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలనే ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి సీతక్క ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

### జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం జాతర పనులను పర్యవేక్షించడం సంతోషం. ఎంపీ బలరాం నాయక్.

మేడారం జంపన్న వాగు పై గతంలో కేవలం 45 రోజుల్లోనే వంతెన నిర్మాణం చేపట్టిన ఘన చరిత్ర మేడారం సొంతమని ఎంపీ బలరాం నాయక్ అన్నారు. అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

### మేడారం పర్యటనకు దూరంగా ఉన్న కొండా సురేఖ..

గడచిన రెండు రోజుల క్రితం సామాజిక మాధ్యమాలే వేదికగా జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మధ్యలో టెండర్ల వార్ జరిగిందని విస్తృత ప్రచారం జరిగింది. ఈ ఘటనపై కొండా సురేఖ ఏఐసీసీ కార్యాలయానికి సైతం ఫిర్యాదు చేసిందనే సమాచారం కూడా సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొట్టింది. సోమవారం మంత్రి పొంగులేటి మేడారం పర్యట సందర్భంగా ఈ ఘటనకు సంబంధించి జర్నలిస్టులతో మంత్రి శ్రీనివాస్ రెడ్డి అంటే ఏమిటో ప్రజలకు తెలుసని అన్నారు. మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్క చొరవతోనే అభివృద్ధి పనులు వేగవంతం అన్నారు. సమావేశం ముగిసిన అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈఎన్సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూ పరిహారం డిపాజిట్ చేయాలి.. కలెక్టర్ స్నేహ శబరీష్..

**గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూముల అంశంపై**

**కలెక్టర్‌తో సమావేశమైన ఎన్‌హెచ్ అధికారులు**

**ప్రభాతవార్త సుబేదారి:** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టులో భాగంగా భూ సేకరణ పూర్తయిన పరకాల డివిజన్ పరిధిలోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 జి ప్రాజెక్టులో భాగంగా పరకాల డివిజన్ పరిధిలో భూసేకరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ , అధికారులు సోమవారం సమావేశమయ్యారు. ఆర్బిట్రేషన్ ఆర్డర్స్ ఇచ్చిన కూడా ఇంకా



ఈ మండలాల పరిధిలోని 10 గ్రామాలకు చెందిన 110 కేసులలో మొత్తం పరిహారం రూ.7.52 కోట్లు, బావులు చెట్లు తదితర స్ట్రక్చర్ కి సంబంధించి రూ.6.50 కోట్లు రావాల్సి ఉండగా వీటిపై కలెక్టర్ సమీక్షించారు. రైతులకు అందించాల్సిన పరిహారం సంబంధించి త్వరగా డిపాజిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా పరిహారం పొందిన తర్వాత కూడా కొందరు రైతులు భూమి మోకాపై ఉండి పంటలు వేసుకున్నారని, ఆ భూములను జాతీయ రహదారుల శాఖకు అప్పగించాలని ఎన్ హెచ్ పిడి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కామాంధుడు..!

**తోటి మహిళా ఉద్యోగిని వేధించిన ఘనుడు**

**పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**

**కేసు నమోదు చేసిన సుబేధారి పోలీసులు**

**వరంగల్ క్రైం అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

పవిత్రమైన ప్రభుత్వం ఉద్యోగంలో ఉండి తోటి మహిళా ఉద్యోగిని వేధించిన ఘటనలో ఓ కామాందుడిపై స్థానిక సుబేధారి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. సుబేధారి ఇన్స్పెక్టర్ ఎ. రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కలెక్టరేట్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ కొన్నేళ్లుగా కార్యాలయంలో పని చేసే మహిళా సిబ్బందిపై ఇర్ఫాన్ లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు ఉద్యోగిని పిర్యాదు చేసింది. సదరు మహిళా ఫిర్యాదు మేరకు లైంగిక వేధింపులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ధర్యాప్తు అనంతరం చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్బంగా అన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా..

**సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ములుగులోని లిఫ్ట్ ఇరిగేషన్ గంగారాం 220 / 11 కెవి సబ్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్బంగా సీఎండీ విద్యుత్ అధికారులతో 220 / 11 కెవి లిఫ్ట్ ఇరిగేషన్ సబ్ స్టేషన్ నుండి కన్నాయి గూడెం వరకు దాదాపు 9 కిలోమీటర్ల 33 కెవి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించే అవకాశాల పై కూలంకశంగా చర్చించారు. ప్రకృతి వైపరీత్యాలు , సాంకేతిక లోపంతో ఏర్పడే విద్యుత్ అంతరాయాలు నిరోధించడానికి ఈ ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాడనికి కృషి చేస్తున్నామని అలాగే ఏజెన్సీ ప్రాంత వాసులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్, డిప్యూటీ కలెక్టర్ ములుగు, ఎమ్మార్వో కన్నాయిగూడెం సయ్యద్ సర్వర్, డిఈ కన్స్ట్రక్షన్ సదానందం, ఏ.డీఈ స్వామి రెడ్డి, ట్రాన్స్కో డిఈ రాజు, ఈ ఈ సివిల్ అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు నైతిక విలువలను పెంపొందిస్తాయి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అటవీశాఖ సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడల యొక్క స్ఫూర్తిని ప్రదర్శించారు. కలెక్టర్ స్మాష్‌లు, ఎస్పీ సర్వీసులు చేయగా సిబ్బంది ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. అలాగే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు కూడా ప్రదర్శించనున్నారని సీసీఎఫ్ డా ప్రభాకర్ రావు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది సేవలను అభినందించారు. క్రీడలు ఆడటం వమ్మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, మండల అటవీ అధికారులు, పరిశీలకులు, సామాజిక అటవీ సిబ్బంది, గ్రామ అటవీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జోన్ స్థాయిలో విజేతలకు చివరి రోజు పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడనుంది. ప్రారంభ మ్యాచ్ తొలుములుగు, ఆసిఫాబాద్ జిల్లాల జట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఐదు జిల్లాల డీఎఫ్ఓలు, అటవీ శాఖ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జిల్లా ప్రజాదివాస్ లో 12 దరఖాస్తులు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించారు. ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే, ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.




## జీవన నైపుణ్యాల అభివృద్ధికి యూనివర్శిటీ కృషిచేస్తుంది

**-కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :




విద్యార్థుల్లో అకాడమిక్ నైపుణ్యాలతో పాటు జీవ, జీవన, వ్యక్తిత్వ నైపుణ్యాల అభివృద్ధికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా, విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో హైదరాబాద్, తెలంగాణా కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (న్యాస్కాం) సంస్థతో ఒక సంవత్సరం కాలానికి అవగాహనా ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దడం, అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతలపై శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్టోబర్ 13, 2025 న కాకతీయ విశ్వవిద్యాలయం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ మధ్య ఒక సంవత్సరం కాలానికి అవగాహన ఒప్పందం (ఏం.ఓ.యు) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా కేయూ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మానసిక, ఆధ్యాత్మిక, సామాజిక, భావోద్వేగ అభివృద్ధికి తోడ్పడే అనేక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు, విలువలు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోబాటు ధ్యానం, యోగా, పాలారిటీ టెక్నిక్స్, డీఅడిక్షన్ శిక్షణలు, శాస్త్ర సాంకేతికత, కమ్యూనిటీ వెల్ఫేర్ కార్యక్రమాలు, మరియు అధ్యాపకుల కోసం ప్రత్యేక శిక్షణలు ఉంటాయన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వవిద్యాలయంలో 10నుంచి 12 కార్యక్రమాలను నిర్వహించే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆయా సంస్థల ప్రతినిధులతో అవగాహనా ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమం లో సైన్సు విభాగాల డీన్ ఆచార్య జి.హనుమంత్, ఆచార్య టి. మనోహర్, డాక్టర్ భిక్షాలు, ఆచార్య వాసుదేవ రెడ్డి, ఆచార్య మల్లికార్జున రెడ్డి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్, డాక్టర్ బొల్లం కిరణ్, డాక్టర్ సిద్ధార్థ, విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.దామోదర్, ఆచార్య జి.అచ్చయ్య, హార్ట్ ఫుల్‌నెస్ ఇన్సిట్యూట్ బాధ్యులు డాక్టర్ అనంత మాధవ మోహన్ తదితరాలు పాల్గొన్నారు.

## టీ హబ్ ప్రతినిధులతో జూమ్ మీటింగ్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :

టి.హబ్ ప్రతినిధులు సోమవారం నిర్వహించిన జూమ్ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పాల్గొన్నారు. టి.హబ్ కాకతీయ యూనివర్సిటీ మధ్య అవగాహనా ఒప్పందంలో పొందుపర్చాల్సిన అంశాలు, ఇరువర్గాల బాధ్యతలు, సమయ లక్ష్యం, విద్యార్థులకు అందించవలసిన నైపుణ్య శిక్షణలు, వాటిలో భాగస్వాములు వారి బాధ్యతలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఆర్. మల్లికార్జునరెడ్డి, ఆచార్య టి. సవితా జ్యోత్స్న, డాక్టర్ బొల్లంకిరణ్, డాక్టర్ సిద్ధార్థ్ టి.హబ్ నుంచి స్వప్న గొర్రెపాటి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలు

టేకుమట్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త:



తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, సిరికొండ అభిమానులు మండల కేంద్రంలో, గ్రామాల్లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపు కున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.సిరికొండ మొట్టమొదటిగా స్పీకర్ హోదాలో జన్మదిన సందర్భంగా మండలంలోని బోర్నపల్లి గ్రామానికి జిల్లా కేంద్రం నుంచి బస్సు సౌకర్యాన్ని కల్పించి నేటికీ 12 సంవత్సరాలు రావడంతో గ్రామస్తులు సిరికొండను గుర్తు చేస్తూ బస్సు డ్రైవరు, కండక్టర్కు సన్మానం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మల స్వామి, మాజీ సర్పంచి నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆకోజు వరదాచారి, తోట సాగర్, పాల శంకర్, బోయినిరజినీకాంత్, కట్ల శ్రీనివాస్, ఎల్లగౌడ్, మాదారపు కుమార్, పసరకొండ లక్ష్మణ్, విజేందర్ గౌడ్, తుమ్మల నాగరాజు, మామిండ్ల మల్లికార్జున్, మారపెల్లి రాయకొముర, ప్రభాకర్, బందెల శ్రీనివాస్, మచ్చ రాజయ్య, మచ్చ శ్రీకాంత్, నేరేళ్ల చరణ్, రాము, మాట్ల శ్రీను, లాడే నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ జన్మదిన వేడుకలు

చిట్యాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త :



మాజీ శాసనసభా ధిప తి, ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనాచారి జన్మదిన వేడు కలను సోమవారం మండల కేంద్రంలో ఆయన అభిమాను లు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వ హించారు.. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో కేక్ కట్ చేసి, బాణా సంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు..అనంతరం ఆయన ఈ సందర్భంగా మా ట్లాడుతూ సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా చేసి నియోజకవర్గాన్ని అనేక అభివృద్ధి పనులను చేపట్టి పూ ర్తి చేశారు. జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించి నిరుపేద లకు మెరు గైన వైద్యాన్ని అందించారు.. భూపాల్ పల్లి నియోజ కవర్గా న్ని అభివృద్ధి పథంలో నడి పించి తనదైన ముద్ర వేసు కున్న ఘనత మధుసూదనా చారికి దక్కుతుందని పేర్కొన్నా రు .ఈ కార్యక్ర మంలో జిల్లా మండల నాయకులు కాను గుల కొంరయ్య, కన్నెబోయిన అశో క్, ఇజ్జిగిరి ఆనందం, మూసాపురి రవీందర్ ,తీగల బాలకృష్ణ, మోత్కూరి సం తో ష్, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీ కాంత్, కోడెల రాజమల్లు, ము స్సా పురి రవి , సంగ రా జేంద ర్, కోడెల నంది ,మేడి పల్లి వి ష్ణువర్ధన్ రావు, గోల కొండ చక్ర పాణి, కొత్త శ్రీనివాస్, పోతన మేని బిక్షపతి, రావుల శ్రీనివా స్ ,బొట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో వాటర్ కూలర్‌ను ప్రారంభించిన విసి!

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 1979-82 పూర్వ విద్యార్థులు 40వేల విలువగల వాటర్ కూలర్‌ను విద్యార్థుల త్రాగునీటి సౌకర్యార్థం బహుకరించిన వాటర్‌కూలర్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ప్రొఫెసర్ రాజేశం, రమణమూర్తి, దయాసాగర్, డేవిడ్, రమేష్, సుబ్రహ్మణ్యం, వేద ప్రకాష్ పాల్గొన్నారు.

## డిగ్రీ ఫీజులను తగ్గించాలని విద్యార్థుల భారీ ప్రదర్శన

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) హన్మకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో యూనివర్సిటీలో వర్షాన్నిసైతం లెక్కచేయకుండా విద్యార్థులు భారీ ప్రదర్శనను నిర్వహించి అనంతరం వైస్ ఛాన్సలర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాను ఉద్దేశించి హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, రంజిత్‌లు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అర్జున్ లు మాట్లాడుతూ కేయూ పరిధిలో డిగ్రీ ఫీజులను భారీగా పెంచి విద్యార్థులను యూనివర్సిటీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత సంవత్సరం ఎగ్జామినేషన్స్ వరకు ఎగ్జామ్ ఫీ, రిజిస్ట్రేషన్ ఫీ, రికగ్నైజేషన్ ఫీ, ఇంటర్ యూనివర్సిటీ స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ పేరుతో 1340రూపాయలు వసూలు చేసేవారు యూనివర్సిటీ అధికారులు ఏకపక్షంగా ఆ ఫీజులను 3250 రూపాయలకు పెంచారు, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు ఎన్నో కష్టాలకోర్చి విద్యనభ్యసిస్తున్న క్రమంలో భారీగా ఫీజుల పెంపు వారికి గుదిబండగా మారిందన్నారు. ప్రభుత్వాలు యూనివర్సిటీ కి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా యూనివర్సిటీని సమస్యల వలయంలోకి నెట్టబడిందన్నారు.ఈ కార్యక్రమంలో, ఆదర్శ్ కుమార్ ఉదయ్ , అవినాష్ , పృద్వి , రాజు, హర్షవర్ధన్, మహేష్, శ్రీశైలం, హరీష్, మణికంఠ, చైతన్య, కృష్ణ, జై కృష్ణ, ప్రవళిక , త్రిష, కృష్ణవేణి, హర్షిత గోపిక, మానస, మంజుల, భవాని, హర్షిని , దీపిక, దివ్య, ప్రియాంక, వెన్నెల, తేజస్విని, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో వెనగంటి బుచ్చిరెడ్డి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఓదార్చారు. అదేవిధంగా ఒడిపిలవంచ గ్రామంలో ఇసునం లక్ష్మీ ఇటీవల పిడుగుపాటుతో మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శలో వారి వెంట బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, పూర్ల వెంకటేశ్వర రావు, పంతకాని సదువలి, నరివెద్ది శ్రీనివాస్, జక్కు శ్రవణ్, మానెం రాజబాపు, చీమల వంశీ, గుండ్లపల్లి అశోక్, రాజేంద్రప్రసాద్, మహేశ్వర రెడ్డి, శ్యామ్ సుందర్, సురేందర్, రవి, శశీధర్, సుధాకర్, రమేష్, నరేందర్ ఉన్నారు.

## చిత్రకళా ఉపాధ్యాయునికి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

కాటారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల కళశాల చిత్రకల ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్‌కు క్రెడెన్స్ బుక్ మాఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్‌పై 0.4మిల్లీ మీటర్ల ఎత్తు 0.2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న ప్రపంచంలోని అతి చిన్న జాతీయ పతాకాన్ని సుమారు గంటపాటు శ్రమించి తయారు చేసినందుకుగాను ముంబైలో ప్రధాన కార్యాలయం గల క్రెడిట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు వికాస్ బొండవే, పునీత్ మాదన్‌లు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించారు. ఇంతకముందు రజనీకాంత్‌కు రెండు బుక్ ఆఫ్ స్టేట్ రికార్డులు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులతో పాటు అంతర్జాతీయ, జాతీయ అవార్డులను కూడా సాధించారు. క్రెడిట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించినందుకు గాను కాటారం టిజీటిడబ్ల్యుయుఆర్జేసీ(బి) కళశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, వార్డెన్ బలరాం, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని, అధ్యాపక బృందం అభినందించారు.

## అడవి పంది ఢీకొని వ్యక్తి దుర్మరణం

మహదేవపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కాటారం మండలంలోని నస్తూర్‌పల్లి గ్రామానికి చెందిన పులాల మల్లయ్యకు ఈనెల 10న మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగ మార్గమధ్యలో సూరారం సబ్‌స్టేషన్ వద్దకు రాగానే రాత్రి సుమారు 9:20గంటలకు అడవి పంది అడ్డు వచ్చి మల్లయ్య బైక్‌ను ఢీకొట్టినట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. ఈసంఘటనలో మల్లయ్య తలకు తీవ్ర గాయం అయినట్లు తెలిపారు. క్షతగాత్రున్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు మల్లయ్య భార్య ఫిర్యాదు పులాల ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# భారతదేశాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మారుద్దాం

-పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

-ఎం.ఎల్ ప్రాంక్లిన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ

-కాళేశ్వరం గ్రామస్తులతో కలిసి అవగాహన ర్యాలీ

మహదేవపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మమదేవపూర్ మండలం కాళేశ్వరంలో కేంద్ర జల సంఘం అప్పర్ గోదావరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.ఎల్ ప్రాంక్లిన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 5.0 స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా స్వచ్ఛత పరిశుభ్రంపై గ్రామస్తులతో కలిసి ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించి క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా హెల్త్ ఇండియా అంటూ నినాదాలు చేశారు. అనంతరం గోదావరి మెయిన్ ఘాట్ మెట్లపై చెత్త చెదారాన్ని, తీరంలో పారిశుద్ధ్యం లోపించి ఉన్న దస్తులు, అస్థికల కుండలు కవర్లు ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి పరిశుభ్రం చేశారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.ఎల్ ప్రాంక్లిన్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని క్లీన్ అండ్ గ్రీన్ ఇండియాగా మార్చాలని, పరిశుభ్రం పచ్చదనం ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోదావరి జలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాలుష్యం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. పరిశుభ్రం అనేది ఒకసారి చేసే ప్రయత్నం కాదని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు కూడా స్వచ్ఛతగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సబ్ డివిజనల్ ఇంజనీర్ డి.చైతన్య, జూనియర్ ఇంజనీరన ఎం.సందీప్, సిడబ్ల్యూసీ సిబ్బంది పాల్గొన్నారు.





## రేపు కాళేశ్వర దేవస్థాన హుండీ లెక్కింపు

మహదేవపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త


జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో రేపు అనగా ఈనెల 15న ఉదయం 10గంటలకు హుండీలను విప్పి డబ్బు లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని అందరూ సకాలంలో హాజరై సహకరించాలని కోరారు.

## డిసీసీ బరిలో అక్బర్ ఖాన్

-నిస్వార్ధంగా సేవ చేసే అవకాశం కల్పించండి

-కాంగ్రెస్ నాయకుల మద్దతు కోరిన ఖాన్

మహదేవపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖాలు చేసినట్లు సోమవారం ప్రకటించారు. దేశ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం సమానత్వం కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జూడో యాత్ర ద్వారా ఇచ్చిన పిలుపుతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలో కొత్త ఉత్సాహం నమ్మకం కలిగిందని, వారు చూపిన బాటలోనే కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రయాణించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న నాకు మహదేవపూర్ మండలంలోని అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజల ఆశీర్వాదాలు నాపై ఉంచాలని, మీ అందరి ఆశీషులతో జిల్లా ప్రజలందరికీ నిస్వార్ధంగా సేవ చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## దళిత బిడ్డను ఆదరించండి..అండగా ఉంటా...

-జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన లేతకరి రాజబాపు

మహదేవపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సోమవారం నామినేషన్ దాఖాలు చేసినట్లు పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన లేతకరి రాజబాబు 2011లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబులు చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. 10సంవత్సరాల పాటు గత బిఆర్ఎస్ పార్టీ ఇబ్బందులు పెడుతూ, ప్రలోబాలకు గురి చేసిన వారికి భయపడి లొంగలేదని అన్నారు. ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మండల ప్రజలకు సేవ చేస్తున్న నన్ను జిల్లా అధ్యక్ష పదవికి ఒక దళిత బిడ్డగా నన్ను కార్యకర్తలు, ప్రజలు, నాయకులు ఆదరించాలని, ఆదరిస్తే ఎల్లవేళలా అండగా ఉంటానని విజ్ఞప్తి చేశారు.

## స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే గంగుల

-కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు

-ఆశీర్వచనం చేసిన కాళేశ్వర ఆలయ అర్చకులు

మహదేవపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో బిఆర్ఎస్ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తూర్పు ద్వారం గుండా ఆలయ అర్చకులు వేద పండితులు మంగళ వాయిద్యాలతో మంత్రోచ్ఛరణలతో సాదర స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ శుభానంద దేవీ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు స్వామి వారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేసి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

తెలంగాణ తొలి శాసన సభాపతి, శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, సిరికొండ అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు, కేక్ కటింగ్ చేసిన అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, శశి కాంత్, ఖలీద్, అగుర్ల శ్రీనివాస్, సూర రాజేష్, సదానందం, మాకోటి ఓదెలు, కిరణ్, తాళ్ల శ్రీనివాస్, సుధాకర్, అనిల్, రంజిత్, పూర్ణ యాదవ్, మహిళ నాయకురాలు మేకల రజిత, ఒరుగంటి లక్ష్మీ ృ, జెరుపుల గంగ, మియాపురం స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ షుగర్ రక్త పూత పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులుఅయితే ఉచిత రవాణా సౌకర్యం, మందులు పారితోషికం అందిస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోవద్దన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు కోమల, సునిత, రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోపాకులు చెరువులో చనిపోయిన మొసలి ప్రత్యక్షం

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కోపాకులచెరువు క్రింద మత్తడికి వెళ్లే మాటులో సోమవారం చనిపోయిన మొసలి పిల్ల ప్రత్యక్షమైనట్లు పలువురు రైతులు పేర్కొన్నారు. గ్రామంలోని మత్తడికి వచ్చే మాటు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు చేపల కోసం ఉచ్చు వలలు వేశారు. ఆ ఉచ్చులో 4 ఫీట్ల పొడవు గల మొసలి పిల్ల చిక్కుకొని మృతిచెందింది. అటు వైపుగా పొలాలకు వెళ్లే రైతులు చనిపోయిన మొసలి పిల్లను చూసి సమాచారం అందించారు. చనిపోయిన మొసలి పిల్లతో దుర్వాసన వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జయముఖి ఫార్మసీడీ విద్యార్థులకు ప్రారంభమైన క్లినికల్ సెషన్లు

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో జయముఖి ఫార్మసీడీ విద్యార్థులకు క్లినికల్ సెషన్లు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్, సూపరింటెండెంట్ డా. కిషన్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసీ డి కోర్సులో క్లినికల్ ట్రైనింగ్ ఎంతో కీలకమైన దశ అన్నారు. విద్యార్థులు వైద్యులతో కలిసి ఆసుపత్రిలో రోగుల సేవ చేయడం ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని పొందుతారు. ఇది వారి భవిష్యత్ ఫార్మసీ కెరీర్‌కు దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు ఆసుపత్రుల విభాగాల్లో ప్రాక్టికల్‌గా విధులు నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన ఔషధ సలహాలు ఇవ్వడం, రోగుల ఫార్మకథెరపీని విశ్లేషించడం, డ్రగ్ ఇంటరాక్షన్లపై అవగాహన పెంచుకోవడం వంటి అంశాల్లో శిక్షణ జరుగుతాయని కళాశాల జాయింట్ సెక్రటరీ టీవీఆర్ఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల జాయింట్ సెక్రటరీ టీవీఆర్ఎన్ రెడ్డి, కళాశాల ట్రెషర్ బి. శంకర్ రెడ్డి, జయముఖి కళాశాల ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. వాసుదేవ మూర్తి, డా. అనిల్,అధ్యాపకులు, వైద్యులు, ఇతర ఆరోగ్య రంగ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## యువత ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను యువత ప్రోత్సహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష శ్రీ అన్నారు. సోమవారం గుండ్లపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కు గాంధీనగర్ యువకులు వాటర్ ప్యూరిఫైర్ అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల త్రాగునీటి వసతుల కోసం యువత ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి పాఠశాలలను కాపాడాలని వారు తెలిపారు. దాతలు గోనె వెంకటేష్, కద్దూరి వంశీ, తోట విజయ్ రెడ్డి, కద్దూరి అమరేందర్, బందారి రాహుల్, జంగిలి రాజు వాటర్ ప్యూరిఫైర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మనోహర్, ఈశ్వర్, భాగ్య శ్రీ, రమేష్, రజిత పాల్గొన్నారు.

## రోడ్లను ఆనుకొని ఉన్న వ్యవసాయ బావులను పూడ్చివేయాలి: ఎంఆర్‌పిఎస్

నెక్కొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గల ఆర్ అండ్ బి రోడ్డును అనుకొని ఉన్న వ్యవసాయ బావిని పూడ్చివేయాలని ఆర్అండ్‌బి జేఈ గోపికి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న మాదిగ సోమవారం విన్నవించారు. గత సెప్టెంబర్ మాసంలో మండలంలోని అప్పల్ రావుపేట గ్రామంలో గల వంతెన ను నిర్మించాలని ఆర్ అండ్ బి రోడ్ల వెంట ముళ్ళపొదలను తొలగించాలని, నెక్కొండ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల వ్యవసాయ భావిని పూడ్చివేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జేఈ గోపి వచ్చి పరిశీలించారు. స్థానిక కమలాకర్ ఇంటి వద్ద వ్యవసాయ బావి ఆర్అండ్‌బి రోడ్డు ఆనుకుని ఉండడం వల్ల గతంలో ఓ మనిషి గేద చనిపోవడం జరిగిందన్నారు. ఇటీవల ఓ వ్యక్తి లారీని తప్పించకపోయి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే అప్పలరావుపేట గ్రామ నడిబొడ్డిన గల వంతెన 50 ఏళ్ల క్రిందిదైనందున శిథిలావస్థకు చేరుకొని ఉందని ప్రమాదాలు జరగకముందే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇడంపాక స్వామి, స్థానికులు ముదినేని కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉచ్చులు బిగిస్తే చర్యలు తప్పవు

**కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్**

**తహసిల్దార్ ఎదుట వ్యక్తి బైండోవర్..**

కాటారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కాటారం మండలం ధన్వాడ గుమ్మల్లపల్లి మార్గంలోని పంట పొలాల్లో విద్యుత్ ఉచ్చులు బిగించారనే ఆరోపణలతో గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన బాపు అనే రైతును కాటారం తహశీల్దార్ నాగరాజు ఎదుట సోమవారం బైండోవర్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ సోమవారం తెలిపారు. నిబంధనలను అతిక్రమించి ఉచ్చులు అమర్చితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా తెలంగాణ తొలి స్పీకర్ జన్మదిన వేడుకలు

టేకుమట్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి రఘుపతి గౌడ్, టిఆర్ఎస్ మండల నాయకులు పసరగొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న భూపాలపల్లి ని జిల్లా చేసి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేసి, భూపాలపల్లి జిల్లా రూపురేఖలు మార్చిన ఘనత ఆయనకే ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం పోరాడుతున్న వ్యక్తి సిరికోండ మధుసూదనాచార్యే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి పేట మాజీ సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొడ్డిరెడ్డి కొండల్ రెడ్డి, పల్లెబోయిన సమ్మయ్య, పని రాజేష్, వేణువంక రవీందర్, మూసాపురి సంతోష్, మాచర్ల రాజయ్య, దారం కృష్ణమూర్తి, లింగంపల్లి కిషన్ రావు, భాష బోయిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేయాలని వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి హైదరాబాద్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో భూపాలపల్లి జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో చేరికలు జరగగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారితో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. భూపాలపల్లి జిల్లా గురించి పలు వివరాలు రవి పటేల్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. పార్టీ నేతలు కార్యకర్తలు బలంగా బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీల అభ్యున్నతి కోసం అధికార ప్రభుత్వంపై పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడాలని, పార్టీలు అవలంబిస్తున్న తీరును ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అన్నారు. రవి పటేల్ భూపాలపల్లిలో జరుగుతున్నటువంటి ప్రస్తుత పరిస్థితుల గురించి రాజకీయ అంశాల గురించి పార్టీ కార్యక్రమాల గురించి అవలంబించవలసిన విధివిధానాల గురించి తీన్మార్ మల్లన్న తో సుదీర్ఘంగా చర్చించి రాబోవు స్థానిక సంస్థలు, ప్రజా సమస్యలు అన్ని వివరంగా చెప్పడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగినటువంటి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ ఈ సందర్భంగా రవి పటేల్ ను అభినందించడం జరిగింది.

## ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

సింగరేణి సేవా సమితి ఉచిత శిక్షణ కోర్సులకై ఫ్యాకల్టీ ల కోసం ధరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి విద్యా కోర్సులైన కంప్యూటర్ (డిటిపి), మగ్గం వర్క్స్, స్పోకెన్ ఇంగ్లీష్, బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్ , మల్టీ మీడియా , జ్యూట్ బ్యాగ్,(ఓసీ ప్రభావిత గ్రామాల మహిళలకు టైలరింగ్) వంటి కోర్సులను నేర్పించుటకు ఫాకల్టీ గా పని చేయుటకు ఆసక్తి, అర్హతఅనుభవం గల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ కే. మారుతి తెలియ జేసారు. అర్హత మరియు ఆసక్తి కలిగిన ఫ్యాకల్టీ సభ్యులు 25102025 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. తమ యొక్క దరఖాస్తులను తగిన అర్హత, అనుభవాల, ధృవపత్రలను,జతపరిచి పర్సనల్ విభాగం నందు అందజేయగలరని వారు తెలిపారు .

# పేదలకు వైద్యం అందించాలన్నదే మోడీ సంకల్పం

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రే..

ఎయిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రే.. అన్ని రాష్ట్రాల్లో ఎయిమ్స్ ఆస్పత్రిల అభివృద్ధి..

84 శాతం బీబీనగర్ ఎయిమ్స్ పనులు పూర్తి.. రాష్ట్ర విభజన చట్టంలో

లేనప్పటికీ తెలంగాణకు ఎయిమ్స్ ను ఇచ్చిన కేంద్రం

*బీబీనగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*



నిరుపేదలకు వైద్యం అందించాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పమని హర్యానా మాజీ గవర్నర్, బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిని సోమవారం ఆయన సందర్శించారు. ముందుగా వైద్య విద్యార్థులతో మాట్లాడారు అనంతరం ఎయిమ్స్ అభివృద్ధిపై సమీక్షి ంచారు. ఓ పి డి కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో లేనప్పటికిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు ఎయిమ్స్ ఆసుపత్రి ని ఇచ్చారని తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి అని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి 84!! పనులు పూర్తి అయినట్లు చెప్పారు. రెండు సంవత్సరాల్లో పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేసుకొని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని తెలిపారు. రూ.1600 కోట్ల నిధులతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన గొప్ప ఆసుపత్రి అని అన్నారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందించాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్రానికి ఎయిమ్స్ ఆసుపత్రి ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహుమతిగా అందించారని అన్నారు. ఎయిమ్స్ నిర్మాణ పనులలో గాని, సౌకర్యాలు కల్పించేందుకు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారాలు అందించాలని అన్నారు.ఎయిమ్స్ లో చదివే వైద్య విద్యార్థులు దేశంలో మంచి వైద్య సేవలు అందించి పేరు తేవాలని అన్నారు. ఓపి ద్వారా ప్రస్తుతం 2 వేల మందికి వైద్య సేవలను అందుతున్నాయని భవిష్యత్తులో భవనాలు పూర్తిచేసుకుని నిత్యం 10వేల మంది రోగులు వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి దేశంలోనే నెంబర్ వన్ ఎయిమ్స్ ఆస్పత్రిగా ఎదుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, డీన్ డాక్టర్ బిపిన్ పి వర్గీస్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వికాశ్ జైన్, డి గోవర్ధన్, డాక్టర్ ప్రశాంత్ మాడ తోపాటు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు దాసరి మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు కొలను లక్ష్మారెడ్డి, పసలాది రామచందర్, దయ్యాల కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కసగోని వంశీ గౌడ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.యువ వైద్యులు సమాజ సేవలో పాలువరచుకోవాలి....ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు అనుగుణంగా యువ వైద్యులు సమాజ సేవ, జాతి నిర్మాణానికి తమను తాము అంకితం చేసుకోవాలని ప్రోత్సహిస్తున్నట్లు మాజీ గవర్నర్, బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎయిమ్స్ అధ్యాపకులు పరిపాలన అధికారులు స్వాగతం పలికారు. దత్తాత్రేయ హాస్పిటల్ బ్లాక్ విద్య ప్రాంతాలతో సహా కీలక సౌకర్యాలను సందర్శించారు. రోగులతో మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ ఈ ఆసుపత్రి ఎవరు ఇచ్చారో తెలుసా అని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. రోగులు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఈ ఆసుపత్రిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చారని తెలిపే ప్రయత్నం చేశారు.

## కర్షకుల కన్నీటి గాథలు వర్ణాతీతం

*.వలిగొండ అక్టోబర్ 13 ప్రభాత వార్త:*



ఆకస్మిక వర్షానికి ఆకస్మిక వర్షానికి కర్షకుల కన్నీటి గాథలు వర్ణనాతీతమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆకస్మికంగా పడిన అతి భారీ వర్షానికి పంటచేలు నేలకొరిగాయి, మార్కెట్లో పోసిన ధాన్యం వరదతాటికి కొట్టుకుపోయి అఘమ్యాకుజరంగా మారాయని, పూర్ణ దేవుడు పగకు కర్షకులు కన్నీరు మున్నీరుగా విలపించడం బాధాకరమని విచార హృదయంతో రైతులను ఓదార్చారు. వలిగొండ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొట్టుకపోయి భీమ లింగం కాలువలో పడగా రైతులు భారీగా నష్టపోయారని, అందుకు ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని రైతులను ఓదార్చారి. అదేవిధంగా భారీ వర్షానికి మండలంలోని వెల్వర్తి గ్రామంలో ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మండల వ్యాప్తంగా భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా అనేక చెరువులు కాలువలు పొంగిపొయిలాయి. ప్రశాంతమైన వాతావరణము ఉందని రైతులు, ప్రజలు వాన రాదని నిశ్చింతగా నిద్రపోగా ఆకస్మికంగా వాతావరణం మార్పు చెంది కుంభవర్షం పడగా గురి అయ్యారు. ఈ సంవత్సరంలో ఇదే భారీ వర్షం అని ప్రజలు అనుకోవడం రికార్డు స్థాయిలో కూడా 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకోవడం ఇదే ప్రథమం. ఎమ్మెల్యే కుంబం వెంట అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, రైతు కూలీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రాణాలను కాపాడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

*భువనగిరి అక్టోబర్ 13 ప్రభాత వార్త:*

రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు . సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సి న చర్యలపై ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు అమలు కాకపోతే ఎన్ హెచ్ ఎ ఐ అధికారుల పై వ్యక్తం చేశారు.ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా లో ధర్మోజి గూడెం క్రాస్ రోడ్డు, కొయ్యలగూడెం బస్సు స్టాప్, వలిగొండ ఎక్స్ రోడ్, అనంతారం బ్రిడ్జి, మోత్కూర్ పాటిమట్లల ఎక్స్ రోడ్ వంటి ప్రదేశాలలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయని, అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీబీ లక్ష్మీ నారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భువనగిరి రూరల్ ఫోటో ంప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

*రూరల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

.జిల్లాలో ఉన్న 6 ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లాలో ఉన్న ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు మండల కేంద్రానికి నాలుగు నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో విద్యార్థులు కాలినడకన, ప్రైవేటు వాహనాలలో వెళ్ళ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఎస్ఎఫ్ఐ సభ్యులు పాల్గొన్నారు.

## పక్వానికి రాని వరి కోతలను నిరోధించాలి

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

*భువనగిరి, అక్టోబర్ 13 ప్రభాత వార్త:*



హార్వెస్ట్ యంత్రాలతో వరి కోతల సమయంలో సరిగా పక్వానికి రాని వరి ధాన్యాన్ని కోతలు జరగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానాకాలం పంటల వరికోత యంత్రాల యజమానులతో సమీక్ష సమావేశం లో కలెక్టర్, రెవెన్యూ అదనపు వీరా రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ తో కలిసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అగ్రికల్చర్ ఆఫీసర్స్ చాలా బాగా పని చేశారని, అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. .రాష్ట్ర స్థాయి లో యూరియా కొరత ఉన్న మన జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు లో దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించే ప్రతి ధాన్యం గింజ కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకునేలా రైతులను చైతన్యం చేయాలన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.జిల్లాలో ఉన్న హార్వెస్టర్ మిషన్ యజమానులు తేమ ఎక్కువ ఉన్న ధాన్యం కోత చేయకూడదన్నారు.గ్రామా ల్లో మండల వ్యవసాయ అధికారులు చెప్పిన సూచన మేరకు వరి కోత చేపట్టాలన్నారు. హార్వెస్టర్ యజమానులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.వ్యవసాయ అధికారులు కూడా నిరంతరం రైతులతో కలిసి కోత కి సిద్ధమయిన వరి పంటను గుర్తించి హార్వెస్టింగ్ చేయించాలని అన్నారు..కొనుగోలు కేంద్రాలకు కూడా వచ్చిన ధాన్యాన్ని రోజు తేమశాతం చెక్ చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు నిల్వ ఉండకుండా చూడాలన్నారు..వరి కోతలు జరిగే సమయములో హార్వెస్టర్ యంత్రాల కోతకు సంబందించి హార్వెస్టర్ల ఆర్ పిఎం , బ్లోయర్ సెట్టింగులు, గేర్ పొసిషన్ లు మొదలైనవి సరిచేసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవో,ఏ ఇ ఓ లు పచ్చి వరి పంట కోతలు జరగకుండా కోతలు జరిగే సమయములో హార్వెస్టర్ యంత్రాల గేర్ ఏ టు బి ఆర్ పి ఎం18 నుండి 20 మధ్యలో నడిచేలా, క్రమ పద్ధతి లో వరి కోతలు జరిగేలాగా తగు చర్యలు తీసుకోవాలని, తద్వారా వరి పంట నుండి తాలు , చెత్త వంటి పదార్థాలు వేరు చేయడం జరుగుతుందని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సి పి, లు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు: ఎమ్మెల్యే వేముల

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 13**

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం నాడు నకిరేకల్ పట్టణంలోని గోరెంకలపల్లి, మంగళపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, నకిరేకల్ తాసిల్దార్, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాచుపల్లి గంగాధర్ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అద్భుతంగా ఆలయభివృద్ధి

**రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి.**

**శాశ్వత పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగును**

**వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ,,**

**గిరిజన సంప్రదాయం ఉట్టిపడెవిదంగా పనులు,,**

**మేడారం ప్రభాతవార్త 13** సమ్మక్క సారలమ్మ ఆలయభివృద్ధి పనులు అద్భుతంగా ఉంటా యన్నారు. సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్పార్లమెంటు సభ్యులు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిపి పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. అధికారులతో మంత్రులుసమీక్ష, అదికారులతో అనంతరం మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని కోరారు. మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ..దేవతల ఖ్యాతి వ్యాపించాలి .ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు సీతక్క తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను




పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అది కారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా ..ఎం పి బలరాం నాయక్ మాట్లాడుతు,,,!!!!!!!!!!గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షి ంచడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో....మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల





పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయ వంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. 2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నా మని పేర్కొన్నారు.అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలు దేరారు. ..అధికారులు,పోలీసులుపెద్ద ఎత్తున హజరయ్యారు!!!!!!!!!!!!అధికారులు,పోలీసులు పెద్ద ఎత్తున హజరయ్యారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు,ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# ఐటీఐ వాక్ ఇన్ అడ్మిషన్లకు ఆహ్వానం

**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం అక్టోబర్ 13:**




ఏటూరునాగారంగిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థ, ములుగు జిల్లాపరిధిలో ఐటీఐ, ఏటీసీ 5వ వాక్ఇన్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ / కన్వీనర్ శ్రీ. జగన్ మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13 నుంచి 17 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, అర్హత కలిగిన అభ్యర్థులు తమ అస్తిత్వ ధృవీకరణ పత్రాలతో ఐటిఐ /ఏటీసీల లో ప్రత్యక్షంగా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**330 గ్రాముల గంజాయి స్వాధీనం ఎస్సై రాజ్ కుమార్**



**ప్రభాతవార్త ఏటూరునాగారం అక్టోబర్ 13:** ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 330 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రంనాలుగు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు వాజేడు నుండి ఏటూరు నాగారం కి గంజాయి తరలిస్తున్నారని సమాచారం మేరకుతన సిబ్బందితో ఎం జె ఫంక్షన్ హాల్ దగ్గర వాహన తనిఖీలు చేయుచుండగా హోండా షైన్ మోటార్ సైకిల్ పై ఏటూరు నాగారం వైపు వస్తున్నఇద్దరు వ్యక్తులను పట్టుకొని పంచల సమక్షంలో విచారించగా వారి పేర్లు 1)తన్నూరి భాను ప్రకాష్ s/o సుందరయ్య కాలనీ వాజేడు మండలం, 2) చిడం సురేందర్ వాజేడు మండలం అని ,వెంకటాపురం లోని ముత్తేబోయిన ప్రేమ్ చందు అనే వ్యక్తి దగ్గర తక్కువ ధరకు గంజాయి కొని అట్టి గంజాయిని ఏటూరు నాగారంలో ఎక్కువ ధరలకు విక్రయించేందుకు వస్తున్నట్లు విచారణలో తేలిందని , నిందితుల నుండి 330 గ్రాముల గంజాయిని మోటార్ సైకిల్ స్వాధీనపరచుకొని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు .ఇట్టి స్వాదీన పరచుకున్న గంజాయి విలువ 13, 500 రూపాయలు ఉంటుందనీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సుధాకర్, సదానందం, గోపి, ధ్రువ, మహేందర్లు పాల్గొన్నారు.

# అధైర్యం చెందొద్దు అండగా ఉంటాం

**కార్యకర్తలను కాపాడుకుంటాం.**

**మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

మంగపేట అక్టోబర్12, ప్రభాతవార్త. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచనల మేరకు, సోమవారం మంగపేట మండలం లోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కుదురుపాక సమ్మక్క ఇటీవల కాలంలో స్వర్గస్థులు అవ్వగా వారి దశదిన కర్మలకు గాను రూపాయలు 5000 వేలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అదేవిధంగాతొండ్యాల లక్ష్మి ్మపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టం శ్రీను గత కొద్దీ రోజుల కిందట అనారోగ్యం తో మృతి చెందగా అయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి అయన కుటుంబ సభ్యులను ఓదార్చి దశదినకర్మ లకు గాను రూపాయలు 5000 వేల ఆర్థిక సాయం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ మాసిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి దామెర సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, కోమటిపల్లి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బూర్గుల సతీష్, సీనియర్ నాయకులు మార్పుల దయాకర్ రెడ్డి, ఎర్ర బాలనర్సయ్య, ్ఘ చందూ పాషా, మేడిద సతీష్, ఎలగొండ వినోద్, జబ్బ అశోక్, కొమ్మరబోయిన మల్లేష్, చింత మహేందర్ రెడ్డి, చిక్కుడు రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# వరంగల్ 1 డిపో ను సందర్శించిన ఆర్టీసీ నూతన ఎం.డి వై. నాగిరెడ్డి

ఎం.డి చేతులమీదుగా ప్రగతి చక్రం అవార్డ్స్ అందుకున్న ఆర్టీసీ కార్మికులు

*అక్టోబర్ 13, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్*

:ఆర్టీసీ నూతన ఎండిగా బాధ్యతలు స్వీకరించిన వై. నాగిరెడ్డి వరంగల్ వచ్చిన సందర్భంగా వరంగల్ 1 డిపో సందర్శించారు. అనంతరం డిపోలో ఏర్పాటుచేసిన ప్రగతి చక్ర అవార్డు కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉద్యోగులుగా ప్రగతి చక్రం అవార్డులు ఎం.డి చేతుల మీదుగా ప్రధానం చేసి ప్రగతి చక్రం అవార్డు అందుకున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎం.డి వై. నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే కే.ఎం.పి.ఎల్ ఇంధన





పొదుపు అవార్డును టీజీఎస్ ఆర్టిసి ప్రథమ స్థానం అందుకుంటుందని దానికి ఆర్టీసీ డ్రైవర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఆర్టీసీ ఆదాయం ఇంధన పొదుపు ద్వారా కూడా రావడం అభినందనీయమని, ఇందును పొదుపు చేయడంలో వరంగల్ రీజియన్ ఆర్టిసి డ్రైవర్లు ముందున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే అత్యధిక ఆదాయం తెచ్చిన కార్మికులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా ఈ క్రింది వారికి వారి చేతుల మీదుగా అవార్డులను అందించారు. అందుకున్న వార వివరాలు: అత్యధిక ఈపికె తెచ్చిన వారు1.ఎం.లింగయ్య, కండక్టర్ జనగామ డిపో 2.డి విజయ్ కుమార్, కండక్టర్ భూపాలపల్లి డిపో 3.టి వెంకటేశ్వర్లు టిమ్ డ్రైవర్ వరంగల్ వన్ డిపో 4.బి.హరి సింగ్ టిమ్ డ్రైవర్, నర్సంపేట డిపో .5.బి. జుమ్ము, అత్యధిక సంవత్సరాలు ఆక్సిడెంట్ రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్, హనుమకొండ డిపో 6.బీడీ రెడ్డి అత్యధిక సంవత్సరాలు ఆక్సిడెంట్ రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్ ,పరకాల డిపో 7.బి మహేందర్ అత్యధిక ఆయిల్ ఆదా చేసిన డ్రైవర్, వరంగల్1 డిపో8.ఈ ఓదెలు అత్యధిక ఆయిల్ ఆదా చేసిన డ్రైవర్ వరంగల్ 1 డిపో అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. మొట్టమొద వరంగల్ 1 డిపో కి వచ్చిన సందర్భంగా ఎం.డి వై. నాగిరెడ్డిని వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, ఎం ఎఫ్ అమల మరియు వరంగల్ 1 డిపో ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎండి వై. నాగిరెడ్డి డిపోలో మొక్కను నాటారు. డిపో మేనేజర్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని కార్మికుల ఉద్దేశించి ఉపన్యాసించారు. రాబోయే మేడారం జాతరను విజయవంతం చేయాలని ఎటువంటి యాక్సిడెంట్లు జరగకుండా క్షేమంగా ప్రయాణికులు గమ్యస్థానం చేర్చి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని ఆర్టీసీ కార్మికులను కోరారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ రాజు, రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, ఈ ఈ రవీంద్రనాథ్, డిఇ ఆంజనేయులు, పిఓ డి. సైదులు, ఏవో రవీందర్, కరీంనగర్ జోన్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ రవీందర్, వరంగల్ సెక్యూరిటీ ఎస్ ఎస్ ఐ సతీష్, వరంగల్ 1 డిపో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ఎస్ఎన్ రావు, హనుమకొండ డిపో మేనేజర్ వరంగల్ వన్ డిపో మేనేజర్ వరంగల్ టు డిపో మేనేజర్ రవిచంద్ర పరకాల డిపో మేనేజర్ భూపాలపల్లి డిపో మేనేజర్ అమంచ ఇందు తొర్రు డిపో మేనేజర్ పద్మావతి జనగామ డిపో మేనేజర్ స్వాతి వరంగల్ వండిపో స్టేట్ మేనేజర్ సంతోష్ కుమార్ వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఎం ఎఫ్ అమల, ఎం.ఎఫ్ గోపాల్ రెడ్డి, హనుమకొండ బస్టాండ్ స్టేషన్ మాస్టర్ ఏపీ కుమార్, పరకాల ఎస్టిఐ కృష్ణకుమారి, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఆర్టీసీ కళాకారుల బృందం నాయకులతోపాటు రీజియన్ లోని 9 డిపోల సూపర్వైజర్లు, డిఐ లు, సేఫ్టీ వార్డెన్లు, వరంగల్ 1 డిపో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఎన్. రావు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మహేందర్ డిపో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అర్జీలు

*ప్రభాత వార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 80 అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులను వాటి పరిష్కారానికి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఆర్డివో మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## నూతన ఎండి ని కలిసిన ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్

*అక్టోబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఆదివారం ఆర్టీసీ ఎం.డి వై. నాగిరెడ్డి వరంగల్ వచ్చిన సందర్భంగా వరంగల్ 1 డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీ విసి అండ్ ఎండి శ్రీ వై. నాగిరెడ్డి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా



కలిసి పూల బోకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా మెమోరాండంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి కొత్త నాగయ్య, రీజనల్ అధ్యక్షులు గూడెల్లి దేవేందర్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ కుమార్, రీజనల్ కోశాధికారి డయానా గ్రేస్ వీరా, రీజినల్ సహాయ కార్యదర్శి పి. రాములు, రీజినల్ జాయింట్ సెక్రెటరీ ఏ. ప్రభాకర్, తోరూర్ డిపో కార్యదర్శి ఎం. రమణ మరియు జోనల్ నాయకులు రమేష్ నాయక్, జై. సంపత్, జోనల్ ప్రచార కార్యదర్శి బి. తిరుపతి, వరంగల్ వన్ డిపో కార్యదర్శి డి. శ్రీనివాస్, పరకాల డిపో కార్యదర్శి ఈ ఆర్ ప్రసాద్, పరకాల డిపో అధ్యక్షుడు ఎల్. గోవర్ధన్, మరి కొంతమంది కార్మికులు కలిసిన వారిలో ఉన్నారు.

## భూ పరిహారం డిపాజిట్ చేయాలి.

.కలెక్టర్ స్నేహ శబరీష్..

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూముల అంశంపై జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఎన్ హెచ్ అధికారులు**

*ప్రభాతవార్త సుబేదారి:*

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టులో భాగంగా భూ సేకరణ పూర్తయిన పరకాల డివిజన్ పరిధిలోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 జి ప్రాజెక్టులో భాగంగా పరకాల డివిజన్ పరిధిలో భూసేకరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ , అధికారులు సోమవారం సమావేశమయ్యారు. ఆర్బిట్రేషన్ ఆర్డర్స్ ఇచ్చిన కూడా ఇంకా ఈ మండలాల పరిధిలోని 10 గ్రామాలకు చెందిన 110 కేసులలో మొత్తం పరిహారం రూ.7.52 కోట్లు, బావులు చెట్లు తదితర స్ట్రక్చర్ కి సంబంధించి రూ.6.50 కోట్లు రావాల్సి ఉండగా వీటిపై కలెక్టర్ సమీక్షి ంచారు. రైతులకు అందించాల్సిన పరిహారం సంబంధించి త్వరగా డిపాజిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా పరిహారం పొందిన తర్వాత కూడా కొందరు రైతులు భూమి మోకాపై ఉండి పంటలు వేసుకున్నారని, ఆ భూములను జాతీయ రహదారుల శాఖకు అప్పగించాలని ఎన్ హెచ్ పిడి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**ఆర్టీసీ ఎండికి మెమోరాండం సమర్పించిన బీసీ సంఘం నాయకులు**

*అక్టోబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆదివారం వరంగల్ 1 డిపోలో ప్రగతి చక్ర అవార్డు ప్రోగ్రాంలో పాల్గొన్న ఆర్టీసీ ఎం.డి వై నాగిరెడ్డి ని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ కమిటీ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా మరియు బొకే తో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎం.డి వై నాగిరెడ్డికి బిసి సంగం నాయకులు ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొన్న ప్రధాన సమస్యలను మెమోరాండం ద్వారా సమర్పించారు. ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021, 2025 పే స్కేల్ వెంటనే చేయాలని, 2017 పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎం ఎస్ రావు, రీజినల్ కార్యదర్శి శ్రీ మాదారపు సాంబయ్య, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, హనుమకొండ డిపో సెక్రటరీ బి. ఎన్. చారి, వరంగల్ 1 డిపో సెక్రటరీ పోతరాజు రమేష్, అధ్యక్షులు దుంపేటి యాదగిరి, వరంగల్ 1 డిపో చీఫ్ అడ్వైజర్ శ్రీ రాతిపల్లి సాంబయ్య ఎడిసి తదితరులు పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

## క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

*ప్రభాత వార్తా సుబేదారి:*



హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం చేసుకున్న గిళీజూ ళిదీది(జూ)వరంగల్ వెస్ట్ విద్యా ర్థునులు..కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ (వుమెన్) – 2025లో వెల్ఫేర్ విద్యారి ్థనులు తమ ప్రతిభను చాటాం ు. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. జట్టు చూపిన సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది.విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ గోలి శ్రీలత గారు, సిబ్బంది అభినందించారు.“మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది” అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అర్జీలు

*ప్రభాత వార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 80 అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులను వాటి పరిష్కారానికి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఆర్డివో మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమానత్వాన్ని మెరుగు పరుచుటే లక్ష్యం

**ఎం.ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజెంటేషన్**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ అక్టోబర్ 13 ప్రభాతవార్త



వ్యర్థాల ఆధారిత వాతావరణ ప్రమాదాల పరిష్కరమే లక్ష్యం గా పనిచేస్తున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్ష (ప్రజెంటేషన్) కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నగరంలో పర్యావరణ పరిరక్షణతో పాటు పౌరుల ఆరోగ్యం ఘన వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేయడానికి ప్రముఖ జాతీయ పరిశోధన విధాన సంస్థలతో మార్గదర్శక సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని ఏం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏం ఎస్ ఎస్ ఆర్ ఎఫ్) ఐ ఐ టి మద్రాస్, శ్రీ రామచంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎస్ ఆర్ ఐ హెచ్ ఈ ఆర్) భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వ్యర్థాలతో మొదలయ్యే వాతావరణ ప్రమాదాలను, ముఖ్యంగా బహిరంగంగా నిర్వహించే డంప్‌సైట్‌లతో పాటు నిర్వహించబడని వ్యర్థాల నుండి ఉత్పన్నమయ్యే అంత్య ఉత్పన్నాలను విషపూరిత వాయువులను నిరోధించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్య సమానత్వాన్ని పెంపొందించడం ఈ సహకారం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. వ్యర్థాల నిర్వహణకు వరంగల్ ఒక బెంచ్‌మార్క్ నగరంగా అవతరించడానికి అవకాశంగా నిలుస్తుందని, స్థిరమైన పట్టణ నిర్వహణ పట్ల నిబద్ధత, పౌరుల ఆరోగ్యకరమైన, వాతావరణ స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో ఈ సంస్థ కార్పొరేషన్ కు సంపూర్ణ సహకారం అందించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సి పి లు ఖలీల్ ప్రశాంత్ రజిత శ్రీనివాస్ రెడ్డి ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ సంతోష్ బాబు ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ప్రతిభ గణేశన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణికి 80 ఫిర్యాదులు

వరంగల్ సిటీ అక్టోబర్ 13 ప్రభాతవార్త



వరంగల్ కలెక్టరెట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలో అధికంగా రెవెన్యూ 40, జిడబ్ల్యూఎం సి 6, హౌసింగ్ 4,డి ఆర్ డి ఓ 4, మిగతా 26 దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబలలుగా కాకుండా సబలులుగా ఎదగాలి

**ఇంటికి దేశానికి ఇల్లాలే రక్షణ కావాలి**

**ప్రధాన వక్త డా.గుజ్జులా సౌమ్య,ఆర్.ఎస్.ఎస్ సహ కార్యవాహిక పాలగుమ్మి భాస్కర లక్ష్మి**

వరంగల్ సిటీ అక్టోబర్ 13 ప్రభాతవార్త



మహిళలు వీర నారీ మణుల్లాగా ఎదిగినప్పుడే ఇంటికి దేశానికి ఇల్లాలే రక్షణ ఉంటుందని ప్రధాన వక్త డా.గుజ్జులా సౌమ్య, ఆర్.ఎస్.ఎస్ సహ కార్యవాహిక పాలగుమ్మి భాస్కర లక్ష్మి తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర సేవికా సమితి విజయ దశమి ఉత్సవాలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలచే ప్రదర్శించ బడిన యష్టి, యోగ్చాప్, అభినయ గీతాలు, ఏకపాత్రాభినయనం వంటి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతి స్త్రీ ఇంట బయట సంస్థలతో మమేకమై దేశభక్తి కలిగి సబలలుగా వర్ధిల్లాలని




అన్నారు. సంఘటిత కార్యాల ద్వారా విజయాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. దేశాభివృద్ధి పథంలోకి దూసుకొని వెళ్తుందో దానిని మరింత పురోగమ దిశలోకి తీసుకొని వెళ్ళే బాధ్యత నేటి తరంమీదే ఉందని గుర్తుచేశారు. అలాగే 89 సంవత్సరాలు పూర్తి చేసుకొని 90 వ సంవత్సరం లోకి అడిగిడుతున్న రాష్ట్ర సేవికా సమితి స్థాపకులు వందనీయ లక్ష్మీబాయి కేల్కర్ ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సంచాలిక డా.మాగంటి అరుణ, వరంగల్ జిల్లా కార్యవాహిక మద్దాల అర్చన, హన్మకొండ జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత, ప్రాంత అధికారిని జ్యోతక్క, పూర్వ వరంగల్ సంఘచాలిక పోకల జ్యోతిర్మయి తదితరులు లు పాల్గొన్నారు



## ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ కన్నెర్ర

**- "వార్త" కథనానికి స్పందన**

**- డంప్‌చేసిన ఇసుక ఎమ్మార్వో కార్యాలయానికి తరలింపు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ తాజామాజీ కౌన్సిలర్ కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్న విషయమై సోమవారం " వార్త " జాతీయ దినపత్రికలో " యధేచ్ఛగా ఇసుక దందా" శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించి అధికారుల తీరుపట్ల కన్నెర్ర చేశారు. ఈసందర్భంగా సంబంధిత రెవెన్యూ అధికారులకు ఇసుక అక్రమ రవాణా దందాపై పూర్తి వివరాలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిసింది. ఈసందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అన్వేష్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో అక్రమంగా ఇసుక డంప్‌చేసిన ప్రాంతాల నుంచి ఇసుకను సేకరించి ఎమ్మార్వో కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఎవరైన అక్రమంగా ఇసుకరవాణా చేస్తే వారిపై కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా ఆర్ఐ అన్వేష్ హెచ్చరించారు.

## ఎన్‌సిసి ఎయిర్‌వింగ్ కాడేట్స్‌కు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 13 ప్రభాతవార్త :

బెంగళూరులో జరిగిన అల్ ఇండియా వాయు సైనిక్ క్యాంపులో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి విజయవంతంగా ముగించుకొని కళాశాలకు చేరుకున్న సందర్భంగా కాడేట్లను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అభినందించారు. గత మూడు నెలల నుంచి వివిధ క్యాంపులో కఠోరమైన శిక్షణ పొంది చివరికకు దేశంలో రెండొవ అతిపెద్ద క్యాంపు అయిన అల్ ఇండియా వాయు సైనిక్ క్యాంపులో విమాన శిక్షణతో పాటు, డ్రిల్, పాయింట్ టూటూ ఫైరింగ్‌లో ఉత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు కాడేట్స్ డి.అరవింద్, ఏ.మణికంఠ, బి.ఉదయకిరణ్, ఎమ్.లావణ్య లకు అభినందనలు తెలిపారు. ఆర్ట్స్ కళాశాలలో శిక్షణ ఇస్తున్న ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## అకాల వర్షానికి ఆగిన మక్కజొన్న కొనుగోళ్లు

**కుండ పోతగా కురవడంతో తడిసిన దాన్యం**

వరంగల్ సిటీ అక్టోబర్ 13 ప్రభాతవార్త

అకాల వర్షానికి వరంగల్ గ్రేన్ మార్కెట్ లో విక్రయానికి వచ్చిన ధాన్యం కొనుగోళ్లు నిలిచి పోయాయి. సోమవారం తెల్లవారుజాము నుండి కురుస్తున్న వర్షంతో మార్కెట్ కు సరుకులు తీసుకొచ్చిన రైతులు ఇబ్బందులు ఎదురుకొన్నారు. ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో మక్కలు తడిసి పోయాయి. మక్క ధాన్యంలో ఉన్న తేమ ఆరి పోవడం కోసమై మార్కెట్ షేడ్స్ పక్కన ఆరుబయట ఆరబోశారు. ఒకేసారి వర్షం ప్రారంభమై ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో వర్షానికి మక్కలు తడిసి పోవడంతో ఖరీదుదారులు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. వర్షం కారణంగా ఆరుగాలం శ్రమించిన తమకు ఆర్థిక నష్టం వస్తోందని రైతులు వాపోతున్నారు. ఏనుమముల వ్యవసాయ మార్కెట్ లో అకాల వర్షానికి మొక్క జొన్నలు తడిసిపోయాయి. మార్కెట్ యార్డులో టార్పాలిన్ పరదలు ఇవ్వకపోవడంతో రైతులు అధికంగా నష్టపోయారు. మొక్క జొన్న తడవడం వల్ల ధర తగ్గిపోతుందని, తద్వారా పంటకు తగిన గిట్టుబాటు రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన మొక్క జొన్నను రైతులు ఆరబెడుతున్నారు.



# గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రస్తుత ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

**- దేశంలోనే రెండవస్థానంలో వరిసేద్యం మనదే**

**- పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో పోటీపడిపనిచేద్దాం**

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



**బచ్చన్నపేట, అక్టోబరు 13 ప్రభాతవార్త :**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంఇచ్చిన హామీలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, రైతాంగానికి భరోసాగా ప్రభుత్వం ఉండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని బచ్చన్నపేట, తమ్మడపల్లి గ్రామాలలో ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పనులు తెచ్చుకోని పోటీపడి అభివృద్ధి పనులు చేసుకోవాలన్నారు. గతప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, రైతాంగానికి పెద్దపీట వేయాలని, రైతులకు బోనస్ అనేది సన్నధాన్యంకే కాకుండా దొడ్డు ధాన్యంకు కూడా ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుక వెళ్తామని, రైతులకు 2లక్షల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, రైతుబంధు గత ప్రభుత్వం లాగా ప్రతిపంటకు ఇవ్వాలని కోరుతామన్నారు. ధాన్యంకేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకచర్యలు తీసుకోవాలని, కేంద్రం నిర్వహకులకు, సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతుధర పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామానుజన్ చారి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, ఏపీఎం రవి, ఐకేపి సీసీలు నర్సింలు, యాదగిరి, సదానందం, విజయలక్ష్మి వివోఏలు, మాజీ ప్రజాప్రతినిధులు, బచ్చన్నపేట కార్యక్రమంలో ప్రగతి కొనుగోలు సంఘం చంద్రమ్మ, కక్కర్ల మమత, మినలపురం పద్మ, మనిక్యల అనిత, అమీర్ ఉన్నీస్స బేగం, సిఏ స్వప్న, సిసి నర్సింలు, చిన్నరామచర్ల వెన్నల సంఘం సిఏ బుచ్చిరాజు, సంపతి కమల, పురుమ లక్ష్మి, కాసల లావణ్య, కాసల రమదేవి, యాకూబ్, పోచన్నపేట సిఏ ఉపేంద్ర, ఇందిర సంఘం, గద్ద సుదారాణి, గొర్రె జయ, నల్లనవనీత, పడిగెం ఎల్లమ్మ, దత్రపు సంధ్య, నారాయణపురం, గంగభవాని సంఘం కమిటీలో సాయిలక్ష్మి, లక్ష్మి, భులక్ష్మి, గంగాభావని, సిఏ ప్రేమలత, సిసి యదగరి బసిరెడ్డిపల్లి, మహిళ జగృతి కొనుగోలు కమిటీ సిఏ మాధవి, కల్పన, రజిత, పద్మ, సంధ్య, చంద్రమ్మ, పలు గ్రామాలలో పలు పార్టీల నాయకులు హమాలి కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## ప్రజల విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



ప్రజల విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్‌లతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజలనుండి 38దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీదరఖాస్తును సమగ్రంగా సమీక్షించి సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందని, సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ గ్రీవెన్స్ డేలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, గృహనిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఆర్‌తో గుండెకు రక్షణ

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గుండెపోటు వచ్చిన వ్యక్తులను రక్షించేందుకు సి.పి.ఆర్.పై ప్రతీఒక్కరూ శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపుహాల్‌లో జాతీయస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సి.పి.ఆర్. కార్యక్రమంపై అదనపు కలెక్టర్లు, పింకేష్ కుమార్ బెన్‌షాలోమ్‌లతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీవరకు జాతీయస్థాయిలో చేపట్టిన సి.పి.ఆర్.శిక్షణ కార్యక్రమంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఆకస్మికంగా గుండెపోటుకు గురైన వారిని సి.పి.ఆర్.తో ఏవిధంగా రక్షించుకోవచ్చునో సంబంధిత శిక్షకులు జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సి.పి.ఆర్.పై అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్యశాఖ అధికారి మల్లికార్జున్‌రావు, సిపిఆర్ శిక్షకులు జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## గానుగుపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసోత్సవాలు

**జనగామ కల్చరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :**

జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1 లో పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం పోషణమాసం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మహేష్ హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈసందర్భంగా ఆకుకూరలు, పప్పులు, కూరగాయల గురించి వివరించారు. అదేవిధంగా చక్కర, ఉప్పు, నూనె అధికంగా వాడడంతో వచ్చే అనార్థల గురించి తెలియచేశారు. అనంతరం బారసాల కార్యక్రమం నిర్వహించడంతోపాటు శ్రీమంతాలు, అన్నప్రసాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం శారద, అంగన్‌వాడీ టీచరు కె.శ్రీదేవి, ఆశావర్కర్ జి.ఇందిర, ఆయా మహిబూబి, తల్లులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక సమావేశం

**తరిగొప్పుల, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



ప్రభుత్వం 42శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని జీవో విడుదల చేసినందున అది అమలై, పట్టుసాధించే వరకు బీసీ కులాలందరు సంఘటితంగా పోరాడాలని బీసీ సంఘాల నాయకుడు చిలివేరు లింగం అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన బీసీ సంఘాల ప్రత్యేక సమావేశంలో చిలువేరు లింగం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా బీసీ సంఘాలు సమిష్టి కృషితో పోరాటం చేస్తేనే రిజర్వేషన్ దక్కుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విధంగా 42శాతం రిజర్వేషన్ సాధించేవరకు బిసి సంఘాలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. 56శాతం ఉన్న వెనుకబడిన తరగతుల జనాభాకు న్యాయంగా 42శాతం రిజర్వేషన్ దక్కాలని, దీనిపై కావాలని అగ్రకుల నాయకులు కోర్టులను అడ్డంపెట్టుకుని రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని, బీసీ కులాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని, దీన్ని సహించేది లేదని మా సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. జిఓ విడుదల చేసిన ప్రకారం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లను, విద్యాఉద్యోగాల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పోచయ్య, అమీర్‌శెట్టి వెంకట్రాజయ్య, బూస యాదగిరి, అంకం రాజారామ్, శ్రీనివాస్, బత్తిని సురేందర్, వెంకటేశ్వర్లు, నేతుల సత్తయ్య, ఏదునూరి నరసింహులు, సుంకరి నరసింహులు, కొమురయ్య, అంజయ్య, రవి, జంపన్న, రామాంజనేయులు, కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## స్థలం ఆక్రమించి ఇల్లునిర్మిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

**రఘునాథపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అప్పటి ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాన్ని నకిలీ పత్రాలతో ఆక్రమించుకొని ఇల్లు నిర్మిస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఎలుమకంటి అమృతమ్మ కోరారు. సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎలుమకంటి అమృతమ్మ, ఆమె కుమార్తె జిలుకర రేణుక కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామానికి చెందిన తన భర్త వెంకటయ్యకు 40ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 200 గజాల ఇంటిస్థలం కేటాయించిందన్నారు. ఆస్థలంలో తాము ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల శ్రీనివాసులు అనే వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి అట్టి 200గజాల స్థలం ఇవ్వాలని, లేకపోతే చంపుతామని బెదిరిస్తున్నాడని పేర్కొంది. దీనిపై రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎల్మకంటి సుగుణమ్మ కుటుంబ సభ్యులతోపాటు జిలుకర శ్రీనివాస్, జిలుకర సోమనాథం, మారపాక రమేష్, ఎల్మకంటి అనిల్, జిలుకర్ శంకర్‌లతో తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, తమకు ప్రభుత్వం రక్షణకల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈసమావేశంలో జిలుకర క్రిష్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**రఘునాథపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కస్తూర్బా బాలికల విద్యాలయంలో "చైల్డ్ హెల్ప్‌లైన్ 1098" ఉమెన్ హబ్, స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలవిద్య, ఆరోగ్యం, భద్రత బాల్యవివాహాలపై, మహిళా సాధికారతపై వివరంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తారని, బాల్య వివాహాల నిర్మూలన, బాలికలపై హింస నివారణ, బాలికలవిద్యను ప్రోత్సహించడం వంటి అంశాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రతీబాలికకు సమాన అవకాశాలు, సురక్షిత వాతావరణం కల్పించడానికి సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చైల్డ్ హెల్ప్‌లైన్ కేసు వర్కర్, ప్రశాంత్, మహిళా సాధికారత విభాగం ప్రతినిధులు పవిత్ర, ప్రీశీలరాణి, యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మనోజ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ హేమలత, సిబ్బంది, విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దంచికొట్టిన వర్షానికి తడిచిన ధాన్యం

**-ఇబ్బంది పడుతున్న రైతులు**

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్నలు తడిచి ముద్దయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న పంటలు వేసిన రైతులు తమ జొన్నలను విక్రయించడానికి వ్యవసాయ మార్కెట్‌లో ఆరబోశారు. కొనుగోళ్లలో వ్యాపారస్తులు ఆలస్యం చేయడం ఒక ఎత్తు అయితే అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా



నష్టపోతున్నారు. మార్కెట్ అంతా మక్కలు పోసి ఆరబెట్టి మ్యాచర్ వచ్చేంత వరకు ప్రతి రోజు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఈ క్రమంలో అనుకోకుండా దంచికొడుతున్న వర్షాలకు ధాన్యం రాశులు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయి రైతులు భారీగా నష్టపోతున్నారు. తమ ధాన్యాన్ని కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ అధికారులు మక్కలు ఆరపోసుకోవడానికి తార్పలిన్ షీట్లు సరఫరా చేయాల్సి ఉండగా అలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## నర్సంపేట వార్త

## 23 నుంచి మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభం

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ నెల 23 నుంచి ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ తెలిపారు. ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆన్‌లైన్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి గాను 47 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని వీరిలో ఆల్‌ఇండియా ర్యాంకు 5, రాష్ట్ర స్థాయి ర్యాంకు 42మంది విద్యార్థులు పొందారన్నారు. వీరికి నేడు ఫౌండేషన్ కోర్సు ప్రారంభించామని 23 నుంచి తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రాజేశ్వర్‌రావుపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. ఇట్టి విషయాన్ని గమనించిన గ్రామస్తులు తవ్విన ప్రాంతానికి పోయి పరిశీలించారు గ్రామంలో కొంత మంది ప్రతి సంవత్సరం గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు చేసి



తవ్వకాలు చేపడుతున్నారని చర్చించుకుంటున్నారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన కీసరి రాజమణి సదానందంలు ఈ తవ్వకాలకు కారకులని ఇదే గ్రామానికి చెందిన కీసరి రాజు, చంద్రయ్యలు వారిపై ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో గ్రామపంచాయతీ రికార్డులు, పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక, డంపింగ్ యార్డు, డ్రైనేజీ కాల్వలను, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి పొడి చెత్తా ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డంపింగ్‌యార్డులో వేయాలన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బంది డ్రైనేజీ కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో పల్లెప్రకృతివనం, స్మశానవాటికలను పరిశీలించారు. రికార్డులను పూర్తిస్థాయిలో రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన విద్యార్థుల తల్లిదండ్రులు

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



తమ పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో అడ్మీషన్లకు అనుమతి ఇచ్చి తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించిన ఘటన మండలంలోని లక్నెపల్లి గ్రామ బిట్స్ కళాశాల ముందు ప్రధాన రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బెస్ట్ అవేలబుల్ స్కీమ్ క్రింద వెనుకబడిన కులాలకు చెందిన నిరుపేద పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించుకోవాలనే నిబంధన ప్రకారం ఒక్కో పాఠశాలలో 10 నుంచి 15మంది పిల్లలను చేర్పించుకోవాల్సి ఉంటుంది. వీరి ఫీజును ప్రభుత్వమే పాఠశాలలకు చెల్లిస్తుంది. ఇలా నర్సంపేట డివిజన్‌లో సుమారు 300మంది పిల్లలు ఆయా తరగతుల్లో అడ్మీషన్లు పొంది చదువుతున్నారు. కాగా వీరికి సంబంధించిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడంలో ఆలస్యం అవుతున్నందున ప్రైవేటు యాజమాన్యాలు అడ్మీషన్ పొందిన విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే స్కూల్‌లో ఉంచుకుం టామని ఇంటికి పంపిస్తున్నారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. రోడ్డుకు ఇరువైపుల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు అనిల్, అశోక్, సంతోష్, రమేష్, యాషిష్, అమీషా తదితరులు పాల్గొన్నారు.

# శాంతి పట్టణ సమాఖ్యలో అక్రమాల ఆరోపణలు

**-అధికారులను బదిలీ చేయాలంటూ కలెక్టర్, ఎమ్మెల్యేకు ఫిర్యాదులు**

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త

పట్టణంలోని శాంతి పట్టణ సమాఖ్య(మెప్మా)లో అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో ఉన్న మహిళల్లో ఆర్థిక పరిపుష్టిని సాధించాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో సంఘాలను ఏర్పాటు చేసి వారికి అప్పులు ఇస్తూ స్వయం సహాయకులుగా చేయడం కోసం ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణ సమాఖ్యలో 38 సమాఖ్యలు ఉండగా ఒక్కో సమాఖ్యలో 15 నుంచి 20 సంఘాలు ఉన్నాయి. మొత్తం పట్టణంలో 800 సంఘాలు ఉన్నాయి. ఇట్టి సంఘాల కార్యకలాపాలను సక్రమంగా నిర్వహించడం కోసం ఒక్కో సమాఖ్యకు ఆర్పిలు ఉన్నారు. వీరిపై అజమాయిషి కోసం సమాఖ్యలో ఏడీఎంసీ ఉండగా జిల్లా స్థాయిలో డీఎంసి ఉంటుంది. వీరిపై మెప్మా పీడీ ఉంటారు. కాగా నర్సంపేట పట్టణ సమాఖ్యలో గత కొంత కాలం నుంచి కొంత మంది చెప్పిందే వేదంగా నడుస్తుండటంతో మిగతా సంఘాల సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో సంఘంలో 2018 నుంచి 25 వరకు జరిగిన ఆడిట్‌లో అవకతవకలు ఉన్నట్లు అనుమానాలు రావడంతో సమాఖ్య కార్య వర్గం తిరిగి ఆడిట్ నిర్వహించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డితో పాటు జిల్లా కలెక్టర్‌కు సైతం వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. 2018 నుంచి ప్రతీ సంవత్సరం చేసిన ఆడిట్‌లో అవకతవకలు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. కార్యవర్గ సభ్యులకు ఆడిట్ నివేదికలు ఇవ్వకుండా లావాదేవీలు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం చూపించడం లేదనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తిరిగి ఆడిట్ చేసి సమాఖ్యను కాపాడాల్సిన అవసరం ఉందని నూతన కార్యవర్గం భావిస్తుంది. 2018 నుంచి 24 వరకు సమాఖ్య ఏడీఎంసీగా ఉన్న ఎస్కె వహీదా తల్లి ఖాజాబి అధ్యక్షురాలుగా కొనసాగడం వల్ల ఆడిట్‌లో జరిగిన అవకతవకలు బయటికి రానివ్వకుండా కాపాడుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. పట్టణ సమాఖ్యకు ఎలాంటి సంక్షేమ పథకాలు వచ్చినా ఏడీఎంసీ వహీదా తన తల్లి ఖాజాబీకి ప్రాధాన్యతను ఇస్తూ మిగతా సంఘాలను నిర్లక్ష్యం చేస్తుందని ఇట్టి విషయంపై జిల్లా అధికారి(డీఎంసీ) దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులను ప్రశ్నించేలక సంఘాల సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులు సైతం వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వగా సమాఖ్య విషయం ఎమ్మెల్యే దృష్టికి ఎందుకు తీసుకుపోయారని డీఎంసీ కార్యవర్గ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అదేవిధంగా ఆర్పిలకు నిర్వహించాల్సిన నెలవారి సమీక్షా సమావేశాలు నర్సంపేటలో కాకుండా వరంగల్ పీడీ కార్యాలయానికి రప్పించి నిర్వహిస్తుండటంతో డీఎంసీ తీరు పట్ల ఆర్పీలు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. పట్టణ సమాఖ్యలో జరుగుతున్న అవక తవకలను నిర్మూలించడం కోసం అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణంలోని సంఘాల్లో ఉన్న మహిళలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి జిల్లెల సాయికుమార్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో మాజీ ఎంపిటిసి పిండి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు వంగేటి అశోక్‌కుమార్, పెండ్యాల రాజు, పాశం పోషాలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## ఐఎన్‌టియుసి ని ఆదరించి మెంబర్షిప్ తీసుకోవాలి

భూపాలపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారంలో ముందున్న ఐఎన్టీయూసీని ఆదరించి మెంబర్షిప్ తీసుకోవాలని ఆ సంఘం కేంద్ర కమిటీ సీనియర్ వాయిస్ ప్రెసిడెంట్ ధర్మపురి కోరారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కే టి కే 5 బావి నందు మెంబర్ షిప్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమానికిగా ముఖ్య అతిథులుగా సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , దాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు పలుసమస్యలను లేవనెత్తడం జరిగినది, దానికి సమాధానంగా ధర్మపురి మాట్లాడుతూ.....గుర్తింపు సంఘం ఎన్నికలలో ఐఎన్టీయూసీ ఏవైతే వాగ్దానాలు, సొంత ఇంటి కల, పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్, మారు పేర్లు సరి చేయడం, అలాగే కార్పొరేట్ మెడికల్ బోర్డు కూడా కార్మికులకు త్వరలోనే అందుబాటులోకి తెస్తామని, పిట్ స్థాయి నుండి కార్పొరేట్ వరకు ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని తప్పకుండా నెరవేరుస్తామని, అలాగే కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, కేంద్ర కమిటీ నాయకులు వేణుగోపాల్ యాదవ్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, బ్రాంచ్ సెక్రెటరీ రవికిరణ్, రాయమల్లు, సెంట్రల్ నాయకులు రాజేష్ ఠాగూర్, బీసీ,ఓబీసీ నాయకులు నవీన్, పిట్ సెక్రెటరీ గట్టు రాజు, ఆనంద్, అజీమ్, సంతోష్, గంధం సంతోష్, సురేష్ అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సేవ్ పాలపిట్టఖి గోడ పత్రికను ఆవిష్కరించిన ఏరియా జియం

భూపాలపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



వన్యప్రా ణుల వారోత్సవాల సందర్భంగా అటవీ శాఖ ముద్రించిన ఖిసేవ్ పాలపిట్టఖి వాల్ పోస్టర్ ను గ్రీన్ వారియర్ జెవిఎస్ చంద్రశేఖర్ తో కలిసి సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సోమవారం కార్యాలయంలో ఆవిష్క రించారు. జియం మాట్లాడుతూ .... పాలపిట్టలు రోజురోజుకు అతరించి పోతున్నాయని, రేడియోషన్ వల్ల వీటికి ప్రాణహాని వుందని తెలియజేశారు. అదేవిధంగా వన్యప్రాణులు మన పర్యావరణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. వన్యప్రాణుల ద్వారా ప్రధానమైన ఉపయోగాలు పర్యావరణ సమతుల్యత, ప్రాకృతిక మూల్యాల పరిరక్షణ, దట్టమైన వర్షాలు, వాతావరణ నియంత్రణ వీటివల్ల సాధ్యం అవుతుందని వివరించారు. చెట్లు క్రీ ఙించకుండా.కొన్ని వన్యప్రాణులు విత్తనాలను భూమి మీద పరచడం ద్వారా అటవీ ప్రాంతాలను అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రత్యేకంగా పక్షులు, కీటకాలు, చిన్న జంతువులు వ్యవసాయ రంగానికి ఉపకరిస్తాయన్నారు . వన్యప్రాణుల పై మానవాళి తీసుకోవాల్సిన రక్షణ చర్యలుఅడవుల్లోకి అనవసరంగా ప్రవేశించకుండా జాగ్రత్త అవసరం అన్నారు . వన్యప్రాణులను గాయపరిచే చర్యలను పూర్తిగా నివారించాలన్నారు . ప్రతి ఒక్కరికి వన్యప్రాణుల సంరక్షణ బాధ్యతగా పరిగణించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి ఎన్విరాన్మెంట్ అధికారి పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజ్ చేయడం, టప్పాల్లో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవుల్లో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది యొక్క బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులకు సందించే ఆహారం, వసతి, పరిశుభ్రత అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, మరియు ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదు

**జిల్లా సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి**

**రేగొండ, గాంధీనగర్ భూపాలపల్లి**

**లో పోషణ మాసం కార్యక్రమం**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ, గాంధీనగర్, భూపాలపల్లి ప్రాంతాలలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్య, సుజాత, రజిత ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జి. మల్లేశ్వరి మేడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో మాట్లాడుతూ.. పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదు. ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరించాలి. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా లభించే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమైనవి. వీటి గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించి, 'పోషణలోపం లేని సమాజం' నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలి" అన్నారు. కార్యక్రమంలో ..గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని.. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### చీఫ్ జస్టిస్ గవాయి మీద దాడి చేసిన

# నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలి

**కలెక్టర్ కార్యాలయం ముందు**

**ఎమ్మార్పీఎస్ నిరసన**

భూపాలపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త



భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో ఇటీవల రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాం బాబు మాదిగ హాజరై మాట్లాడుతూచీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసింది. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలన్నారు. ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయ వ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం డిప్యూటీ కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు దోర్నాల భరత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మేరపట్టి అశోక్ మాదిగ మంద కిరణ్ మాదిగ, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మామిడి రవి మాదిగ, భూపాలపల్లి ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల వైకుంఠం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొలుగూరి రవీందర్ మాదిగ, ఒంటరి రాజేష్ మాదిగ, బోడికల శ్రీకాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

-న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య




**బయ్యారం,అక్టోబర్13,ప్రభాతవార్త:** మొక్కజొన్న పంట గత నెలరోజులుగా మార్కెట్‌కు వస్తున్నా ఇప్పటి వరకు మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలేదని దీంతో ప్రైవేట్ వ్యాపారులు 15,16వందలకు మించి కొనుగోలు చేయడంలేదని సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. సోమవారం బయ్యారంలో బైక్‌ర్యాలీ నిర్వహించి తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్న మంత్రి తుమ్మల మాటలు నీటి మూటలైయ్యాయన్నారు. రోడ్లపై కళ్లాల్లో మొక్కజొన్నలు ఆరబోసుకొని ఎదురు చూస్తున్న రైతులు అకాల వర్షాల కారణంగా తడిసి ముద్దైయ్యాయన్నారు. రక్షణకు కనీసం టార్పలిన్ పట్టాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. ఒకవైపు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు ఏజెన్సీలో మొక్కజొన్నను ప్రధాన పంటగా సాగుచేస్తున్నారని అనేక ఇబ్బందులు ఎదుర్కొని పండించిన పంట ప్రైవేట్ వ్యాపారుల దోపిడికి గురై రైతులు ఆగమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 6,24,544ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని సగటున ఏకరాకు 18.50క్వింటాళ్ల దిగుబడి వచ్చి మొత్తం 11.56లక్షల టన్నుల దిగుబడి వచ్చి మొత్తంగా 11.56లక్షల టన్నుల దిగుబడి వచ్చిందని ఈ పంటను ప్రభుత్వమే కనీస మద్దతు ధర రూ.2400కొనుగోలు చేయడంతో పాటు తడిసిన మొక్కజొన్నను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకాల్ల మురళీకృష్ణ, బిక్షం, పూనెం బిక్షం, నర్సింహ, నాగేశ్వరరావు, లింగన్న, రాంబాబు, వెంకటేశ్వర్లు, వీరభద్రం, నాగేశ్వరరావు, రాము, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ మృతిపై విచారణ జరపాలి

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్13,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీ అంగన్వాడి టీచర్ బానోత్ మాధవి అనుమానాస్పదం మృతిపై తక్షణ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మహబూబాబాద్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సరోజ, రోజలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ మాధవిది ఆత్మహత్య కాదని హత్యేనని ఆమె శరీరంపై అనేక గాయాలు ఉన్నాయని ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు కోరారు. మాధవి మృతిచెందిన విషయం తెలుసుకొని పలువురు అంగన్వాడి టీచర్లు, ఆయాలు మాధవి భౌతికకాయాన్ని సందర్శించి సానుభూతి, సంతాపాన్ని వెల్లడించారు. సంతాపం తెలిపిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందు, యూనియన్ సీనియర్ నాయకురాలు సులోచన, సుజాత, ఆండాలు, హేమ, సుభాషిని, కనకలక్ష్మి, మల్లికాంబ తదితరులు ఉన్నారు.

## ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జాబ్‌మేళ

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్13,ప్రభాతవార్త:** జిల్లా ఉపాధి కార్యాలయంలో శ్రీనివాస నర్సరీ, మారుతీ ఆగ్రోటెక్ మహబూబాబాద్ లో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అడ్వైజరీ, గ్రూప్ లీడర్స్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణతతో 18నుండి 35మద్య వయసు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు వారి స్వంత మండలాల్లో పనిచేయుటకు అర్హత కలిగిన స్త్రీ/పురుష అభ్యర్థులకు జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 15న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు 15న ఉదయం 10.30గంటల నుండి 2గంటల వరకు జిల్లా ఉపాధి కార్యాలయంలో విద్యార్హతల సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

## విద్యుత్‌శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలోని విద్యుత్‌శాఖ అధికారులతో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితులు, వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడం, విద్యుత్ అంతరాయం తదితర అంశాలపై అధికారలును అడిగి తెలుసుకున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందజేసి సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ అంతరాయం లేకుండా సాంకేతిక కారణాలు లేకుండా చూడాలని విద్యుత్ అంతరాయం జరిగితే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తప్పవని ప్రజలు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో నేడు ఉచిత కంటి పరీక్షలు

**మహదేవపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి సన్నిధిలో శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నేడు మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుతాయని ఆసుపత్రి యాజమాన్యం సోమవారం ప్రకటనలో పేర్కొంది. కావున కాళేశ్వరం, పలుగుల, మద్దులపల్లి, కన్నెపల్లి, బీరసాగర్, కుంట్లం ప్రాంతాల ప్రజలు, వృద్ధులు ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక





**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్13,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు కిషన్‌నాయక్, గౌరవ అధ్యక్షులుగా సోమ గోవర్ధన్, కోశాధికారిగా గూడె చంద్రమౌళితో పాటు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంత భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా వివిధ రంగాల్లో పనిచేసి సేవలందించిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు తాము దాచుకున్న పొదుపు డబ్బులను కూడా ప్రభుత్వం చెల్లించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. రిటైర్‌మెంట్ తర్వాత ప్రతి ఒక్కరి జీవితంలో అనేక సమస్యలు ఉంటాయని వాటిని తీర్చడంలో అనేక ఇబ్బందులు పడుతుంటారని అలాంటి వారి బకాయిలను ఆపడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇట్టి బకాయిల సాధన కోసం మహబూబాబాద్ జిల్లాలో దశలవారీగా పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ పోరాట కార్య క్రమం ప్రజల్లో కి తీసుకె ళ్లి ప్రజల మద్దతు కూడగ ట్టి ఉద్యమా న్ని తీవ్రత రం చేస్తామన్నారు. మా ఎన్నికకు సహకరించిన జిల్లా రిటైర్డ్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వం తరుపున కల్పించే సౌకర్యాలు కల్పించేలా కృషిచేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఆదివాసీ యువకునికి వ్యాయామ విద్యలో డాక్టరేట్

**బయ్యారం,అక్టోబర్13,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రానికి చెందిన ఈసం లక్ష్మినర్సయ్య-పూలమ్మ దంపతుల కుమారుడు ఈసం నాగేష్ తమిళనాడు అన్నామలై యూనివర్సిటీలో రెగ్యులర్ పిహెచ్‌డి డిగ్రీని డాక్టర్ కే.శివకుమార్ ప్రొఫెసర్ హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఎఫెక్ట్ ఆఫ్ సక్ అండ్ ఏరోబిక్ ఇంటర్వెల్ ట్రైనింగ్ ఆన్ సెలెక్టెడ్ స్పీడ్ అండ్ ఎడ్యురెన్స్ పారామీటర్స్ అమాంగ్ స్టేట్ లెవెల్ ఖోఖో ప్లేయర్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఇండియన్ ఏగ్జామినర్ డాక్టర్ ఎన్.మురళిరాజన్ ప్రొఫెసర్, అలగప్ప యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టర్‌ను ప్రధానం చేశారు. తన కుటుంబ సభ్యుల ప్రొత్సాహం, విద్య నేర్పినే గురువులు, స్నేహితుల మద్దతుతో డాక్టరేట్ పట్టా సాదించగలిగానని తెలిపారు.

## పంచాయతీ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**గార్ల,అక్టోబర్13,ప్రభాతవార్త:**



ఈ నెల 24,25తేదీల్లో గ్రామపంచాయతీ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ రాష్ట్ర మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎం.శ్రీను, కిరణ్, సతీష్, నరేష్, దాసు, దస్తగిరి, నరేష్, వీరస్వామి, బద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ

**గార్ల,అక్టోబర్13,ప్రభాతవార్త:** మండలంలోని పినిరెడ్డి గ్రామంలోని సుందరయ్య కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వంగూరి చిన్న వీరన్న కుంటూనికి రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ మేరకు వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ట్రస్ట్ సభ్యులు, యూత్ కుటుంబ సభ్యులు, బందువులు తదితరులు పాల్గొన్నారు.



## వివోఏల సమస్యలు పరిష్కరించాలి

నెల్లికుదురుఅక్టోబర్ 13,ప్రభాత వార్త



ఐకెపి విఓఏల సమస్యలు పరిశరిస్కంచాలని అసంఘం నాయకులు,సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మండల కమిటీ సమావేశం స్థానిక విశ్రాంతి భవనంలో ఐకెపి వివోఏల మండల కమిటీ సమావేశం వివోఏ అధ్యక్షులు హనుమంతు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా వివోఏల జిల్లా ఉపాధ్యక్షులు వేలశాల సుధాకర్, పెరమండ్ల బాబు గౌడ్ సిఐటియు నాయకులు హాజరై మాట్లాడుతూ ఐకెపి వివో ఎ లకు ప్రభుత్వం ఇస్తామన్న రూ. 26వేల వేతనం ఇవ్వాలని, గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనం అదనపు పని భారం తగ్గించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వివోఏల కు సి సిలుగా పదోన్నతి కల్పించి, జాబ్ చాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 46 రోజులు వివో ఏ లో సమ్మె చేయడం జరిగింది. అనాడు ఎమ్మెల్యేగా ఉన్న శీతక్క గారు మా ప్రభుత్వం వస్తే రూ. 26 వేల ఇస్తామని పీఎస్ఎల్ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందిని,ఎలక్షన్ ముందు మేనిఫెస్టో రూ. 20వేలు వేతనం ఇస్తామని పత్రిక ప్రకటన చేయడం జరిగిందని ఎప్పటికైనా డిమాండ్లలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వివో ఏల మండల అధ్యక్షులు గుగులోతు హనుమంతు,కోశాధికారి ఇంద్ర, మంజుల అశోక్,రమేష్,సుజాత స్వప్న,ఉష,సరిత,గడ్డల అశోక్,రాపాకి రమేష్, బాలాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన యజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

నరసింహులపేట,అక్టోబర్13,ప్రభాతవార్త



రైతులు పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు సోమవారం మండలంలోని బొజ్జన్నపేట ముంగిమడుగు గ్రామాలలో వరి పంటలను పరిశీలించి మండలంలో వానాకాలం సీజన్లు 5720 ఎకరాలలో రైతులు వరి పంట సాగు చేశారని ప్రస్తుతం వరి పంటలు సుడిదోమ బ్యాక్టీరియా ఎండు తెగులు అగ్గి తెగులు ఎక్కువగా ఉందని దీని నివారణకు సంబంధిత ఎరువులు పిచికారి చేసుకోవాలని ఈ సమయంలో నీరు నిలవకుండా ఉంచడంతోపాటు యూరియా వెయ్యరాదని రైతులకు సూచించారు వ్యవసాయ విస్తానధికారి కళ్యాణి రైతులు రామ్మూర్తి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

నరసింహుల పేట అక్టోబర్13 ప్రభాతవార్త



మండలంలోని రైతులందరూ సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు సోమవారం మండలంలోని రూపుల తండా గ్రామంలోని రైతులకు కంపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు తమ పంటల వివరాలను వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాలకు వచ్చి తమ పంటల వివరాలను నమోదు చేసుకోవడం జరుగుతుందని దీనికి అన్ని గ్రామాల రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని పంటల వివరాల నమోదు ప్రకారమే రైతులు పండించిన వరి పత్తి పంటలకు పంటలు నమోదు అయిన సర్వే నెంబర్లలో మాత్రమే రైతులు పండించిన పంటలు ప్రభుత్వం కొనుగోలు చేసే దాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు సి సి ఏ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసే పంటలను అమ్ముకునేందుకు అవకాశం ఉన్నందున రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు ఏఈఓ కళ్యాణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే సేవా దృక్పథం అలవర్చుకోవాలి

తొర్రూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త




విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు. మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో భాగంగా మూడవరోజు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా 50 మంది వాలంటీర్లు ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగస్వాములైన విద్యార్థులను డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్యాధికారి బి. నందనాదేవిలు అభినందించారు. డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ ....విద్యార్థుల్లో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం పెంపొందించేందుకు, సమాజం పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ క్యాంపులు అభినందనీయమన్నారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలమని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, ప్రియాంక, శంకర్, మానస, అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కురుస్తున్న పాఠశాల భవనం

### పట్టించుకోని అధికారులు

### నాయకుల మాటలు హామీలకే పరిమితం

ఇనుగుర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త



చినుకు పడితే చాలు దినదిన గండంగా మారిన పరిస్థితి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల భవనం పైకప్పు పెచ్చులు ఊడి పోయాయి ఆదివారం కురిసిన భారీ వర్షానికి పెచ్చులు ఊడిపోయిన వాటి నుంచీ వర్షపు నీరు కారుతుంది గత సంవత్సరం జూలైలో మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షాలకు స్లాబ్ పైపెచ్చులుడిపోయాయి ఈ సందర్భంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ గత జూలై 22వ తారీఖున పాఠశాలను సందర్శించి స్లాబు పైకప్పు పెచ్చులూడి కూలే స్థితిలో ఉన్న పరిస్థితి గమనించి అసంపూర్తిగా ఉన్న బిల్డింగును పూర్తి చేస్తానని ఏడు లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపిస్తానని చెప్పి హామీ ఇచ్చి ఏడాది గడిచినా కనీసం టెండర్లు కూడా పిలవకుండా యాది మరిచారు అదేవిధంగా ఇనుగుర్తి గ్రామవాసి ప్రస్తుత బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు పెట్రోలియం సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర 2025 జనవరి ఒకటవ తారీఖున పాఠశాలను సందర్శించి తన పెట్రోలియం సహజ వాయువు శాఖ నుంచి 6 కోట్లు గాయత్రి గ్రూప్ ఆఫ్ సంస్థ నుండి 1 కోటి మొత్తం 7 కోట్ల రూపాయలతో అత్యాధునిక సదుపాయాలతో నూతన భవనాలను పాఠశాలకు నిర్మిస్తానని చెప్పారు కానీ ఆయన హామీ కూడా ఇంకా కార్యరూపం దాల్చకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే పాఠశాల మొత్తం కురుస్తుంది దీంతో ఆదివారం కురిసిన వర్షానికి డస్ట్ బీన్స్ ను వర్షం నీళ్లు పడే వద్ద ఉపాధ్యాయులు పెట్టి బిక్కు బిక్కున ఘడుపుతున్నారు ఏదైనా ప్రమాదం జరగకముందే ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి కనీసం పెచ్చులూడిన పైకప్పుకు మరమత్తులైన చేపించాలని ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు మండల ప్రజలు కోరుతున్నారు

## వాన పడితే బురదమయం

ఇనుగుర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీ ్మపురం నుండి చెట్ల ముప్పారం వెళ్ళు రహదారి ఆదివారం కురిసిన వర్షానికి బురదమయంగా మారింది రహదారిపై గుంతలు ఏర్పడడంతో పాదచారులు, వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు రహదారిలో నడవలేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు



# 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా తీర్చిదిద్దాలి

### వందేమాతరం ఫౌండర్ రవీందర్ రావు

ఇనుగుర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఆర్థిక స్తోమత తో సంబంధం లేకుండా అందరికీ విద్య అందుబాటులోకి తేవాలని ఎన్నారైలు కృషి చేయడం అభినందనీయమని వందేమాతరం ఫౌండర్ రవీందర్ రావు అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయురాలు జేరుపారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా గంజి కళావతి రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాఠశాలలోని లైబ్రరీకి పుస్తకాలు ఆయన చేతుల మీదుగా అందించారు ఇవే కాకుండా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు, జిల్లా పరిషత్ పాఠశాల కు కలిపి ఇద్దరు విద్యావాలంటీర్లను ట్యూషన్ కోసం చారిటబుల్ ట్రస్ట్ వారు తన సొంత ఖర్చులతో నియమిస్తున్నట్లు వారు తెలిపారు అలాగే వందేమాతరం ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందిస్తామని తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ చరిత్ర కలిగిన గ్రామంలో చారిటబుల్ ట్రస్టు ద్వారా ముందుకు రావడం



చాలా అభినందనీయమని శత శాతం ఉత్తీర్ణతే లక్ష ్యంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని దానికి ఉపాధ్యాయులతో పాటు గ్రామంలోని పెద్దలు యువకులు పూనుకొని పేద విద్యార్థుల శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ గుజ్జునురి బాబురావు,ఎన్నారై గంజి జితేందర్ రెడ్డి,గంజి రాంరెడ్డి,గంజి రాజేందర్ రెడ్డి, బొబ్బిలి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో ఉప్పొంగిన వాగులు

### పలు గ్రామాలకు అంతరాయం

### వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు

*కొత్తగూడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



ఏజెన్సీలో పొంగి పొర్లుతున్న వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయొద్దని తహశీల్దార్ కే రాజు, ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నర్సంపేటకు వెళ్లే గుంజేడు వాగు, కొత్తపల్లి వైపు వెళ్లే రాళ్ల తేట్టే వాగు, ఇల్లందు వైపు వెళ్లే బూర్కపల్లి వాగు లు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం కొత్తగూడలో 91మీ.మీ గా నమోదయ్యింది. మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ ప్రాంతం పూర్తిగా నీటమునిగింది. వాగులు రావటంతో ఉపాధ్యాయులు, వివిధ శాఖ ఉద్యోగులు వాగుల వద్ద ఫొటోలు దిగి అధికారులకు పంపి వెనుదిరిగారు. ముందస్తుగా ఏజెన్సీ లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తహశీల్దార్ కె రాజు, ఎస్సై రాజ్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీఓ దేవులపల్లి రామకృష్ణ మండల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో భారీ వర్షాల కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిత్యం పరిస్థితిని గమనిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాగుల వద్ద పోలీస్ భారీ బందోబస్తుతో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెరువులు, కుంటలు, కాలువలు, లో లెవెల్ వంతెనలు, బ్రిడ్జిలు తదితర ప్రదేశాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని చెప్పారు. చేపల వేటకు వెళ్లకూడదని, గొర్రెలు, పశువుల కాపర్లు, వ్యవసాయదారులు స్వీయ రక్షణ చర్యలు పాటిస్తూ ఉండాలని మండల ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్సై సదానందం కానిస్టేబుల్ లు గణపతి, ప్రశాంత్, భరత్, కిషోర్, ఆర్ ఐ పరమేష్రె, పాపారావు , పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.




# .భారీ వర్షంతో రైతుల ఇబ్బందులు

*కేసముద్రం, అక్టోబర్ 13, ప్రభాత వార్త*


కష్టపడి రైతులు అప్పులు తెచ్చి పంటలు పండించి పండించిన ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకు వెళ్తున్న క్రమంలో భారీ వర్షాలతో రైతులు తమ పండించిన మొక్కజొన్న. వరి పత్తి. పంటలు తడిసి ముద్దయ్యాయి. మండలంలో చాలాచోట్ల వర్షానికి వరి నేలమట్టమయ్యాయి దీనితో రైతులు కన్నీరు మున్నిరవుతున్నారు. రైతులకు సకాలంలో యూరియా అంధక పడిన బాధలు అంతా ఇంతా కాదు. ఒక యూరియా బస్తా కోసం ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడి యూరియా బస్తా తీసుకువెళ్లి పంటను పండిస్తే పండించిన ధాన్యం కూడా తడిసి ముద్దయ్యేసరికి రైతులు ఏం చేయాలో తెలియని దీన స్థితిలో కన్నీరు మునిరవుతున్నారు. పంట నష్టం కలిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. భారీ వర్షం వల్ల గూడూరు కేసముద్రం కు వెళ్లే రహదారిలో వట్టి వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

# ఐనవోలు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన కేంద్ర అధికారి

### జాతీయ స్థాయి ఉత్తమ పో లీస్ స్టేషన్ ఎంపిక కోసం కృషి చేసిన ఐనవోలు ఎస్హెచ్ఓ పస్తం శ్రీనివాస్

### వివిధ కోణాల్లో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన అధికారి

*ఐనవోలు,ప్రభాతవార్త*



జాతీయ స్థాయి ఉత్తమ పో లీస్ స్టేషన్ ఎంపిక కోసం పో లీస్ డిపార్ట్మెంట్ పరంగా ఉన్న అన్ని రకాల నియమ నిబం ధనలు పాటిస్తూ గత కొన్ని రోజులుగా ఐనవోలు పోలీసు లు తీవ్రంగా కృషి చేస్తూ సిద్ధ మయ్యారు. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ వారు దేశవ్యాప్తంగా ఉత్తమ పోలీస్ స్టేషన్ల ను ఎంపిక చేసి ప్రతి ఏటా అవా ర్డులు,ప్రశంస పత్రాలు అంద జేస్తారు. అందుకు 2025 గాను రాష్ట్రంలో ప్రతి మూడు పోలీ స్ స్టేషన్లను, దేశవ్యాప్తంగా 78 స్టేష న్లు ఎంపిక చేయగా అందు లో ఐనవోలు పోలీస్ స్టేషన్ ఒ కటిగా నిలిచింది. కాగా సోమ వారం ఐనవోలు పోలీస్ స్టేషన్ ను కేంద్ర హోం శాఖ ఎవాల్యూ షన్ అధికారి సయ్యద్ మ హ మ్మద్ హసన్ సందర్శించిడాక్యుమెంటేషన్, రికార్డులు, ఇన్ఫ్రా, స్టేషన్ ప్రాంగణం, సి బ్బంది ప్రవర్తన పరిశీలించారు. అలాగే పోలీస్ అధికారులు పౌ రులతో వ్యవహరిస్తున్న పని తీరును గమనించారు. పోలీస్ డిపార్ట్మెంట్ పరంగా ఉన్న 19 పారామీటర్ల పై పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు తెలు సుకొని అంచనాలను నమోదు చేసుకున్నారు. అదేవిధంగా వివిధ కోణాల్లో క్షుణ్ణంగా పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశా రు. 2024 సంవత్సరంలో 100 డయల్ కు 1207 కాల్స్ రాగా అటెండ్ చే సి సగటున 4.08 నిమిషాల్లో సంఘటన స్థలానికి వెళ్లినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. 840 సన్నిహిత ఫిర్యాదులు రాగా 236 ఎఫ్ఐ ఆర్ నమో దు చేసి 60 రోజుల్లో చర్యలు తీసుకున్నట్లు తెలిపా రు. పోలీ స్ స్టేషన్ ను సంద ర్శించిన అనంతరం ఎవా ల్యూషన్ అధి కారి సయ్యద్ మహమ్మద్ హసన్ విలేకరు లతో మాట్లాడా రు. జాతీయ స్థాయి ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపికలో భాగంగా ఐనవోలు పోలీస్ స్టేషన్ను సందర్శించిన ట్లు చెప్పారు. డిసెంబర్ లో ఉత్తమ పోలీస్ స్టేషన్లకు అ వార్డులు,ప్రశంస పత్రాలు ఇవ్వ నున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో టాప్ 3 లో ఐనవోలు పోలీస్ స్టేషన్,దేశవ్యాప్తంగా 78 స్థానం లో విలువనున్నట్లు తెలిపారు. ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కు మా ర్,మా మునూరు ఏసిపి వెంకటే ష్, పర్వతగిరి సీఐ రాజగోపా ల్, ఎస్ఐ ప్నస్త శ్రీనివాస్, సి బ్బంది తదితరులున్నారు.

# కల్వర్టు దాటే ప్రయత్నం చేయొద్దు.

*అక్టోబర్ 13,ప్రభాత వార్త*



మండలంలోని కఠినగరం కోమాట్లాగూడెం ప్రధాన రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కి తాత్కాలిక మరమ్మతు చేసిన సైడ్ రోడ్ పై ఆదివారం కుర్శిన భారీ వర్షానికి రోడ్డు పై ఉధృతంగా ప్రవహి స్తుండగా,సోమవారం గంగారం ఎస్ ఐ రవికుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా రాకపోకలను ఆపివేశారు ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడుతూ ,ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ఎవరు కూడా దటవద్దు అని అక్కడే తన సిబ్బంది తో ఉండి ప్రజలు ఎవరు వాగులు దటకుండా చూసారు

# నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఒరేంటర్ కాంటెస్ట్ కార్యక్రమం

*అక్టోబర్ 13 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*



విద్యర్థుల సక్సెస్కు నారాయణ విద్యాసస్థలుడిప్యూటీ జనరల్ మేనేజర్, రిజ్వానాఇమ్రాన్ ముఖ్య అతిదులుగా మండల విద్యాధికారులు మనోజ్ కుమార్, నెహ్రూ నాయక్వరంగల్ జిల్లాలో జోనల్ స్థాయిలో ఐశ్వర్య కన్వెన్షన్ హాల్ హన్మకొండ లో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఒరేంటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనగా నిర్వహించారు, వరంగల్ జోనల్ స్థాయిలో ఉన్న నారాయణ స్కూల్స్ కాజీపేట్ బ్రాంచ్, జనగాం బ్రాంచ్, హన్మకొండ బ్రాంచ్, హంటర్ రోడ్ బ్రాంచ్, నుండి విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద మొత్తంలో దాదాపు 1500 మంది పాల్గొని ఉత్సాహ పూరిత వాతావరణం లో విజయవంతం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా కాజీపేట్, హన్మకొండ మండల విద్యాధికారులు బి మనోజ్ కుమార్, జి నెహ్రూ నాయక్ హాజరయారు, విరితో పాటు టీ రఘు అసిస్టెంట్ ప్రొపెసర్, స్కూల్ అసిస్టెంట్ లొ ఉన్నారు, నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానఇమ్రాన్ హాజరై విద్యార్థిలను ప్రోత్సాహించారు, జ్యోతి ప్రజ్వాలనాతో కార్యక్రమం మొదలయింది, ఈ కార్యక్రమం చామ్స్, హైస్కూల్ విద్యార్థులు తమ యొక్క ప్రతిభను కనబరిచారు, కమ్యూనికేషన్ నై పుణ్యాల పై విద్యార్థులు ఫోటపోటీగా, అదేవిదంగా ఆట పాటలతో, నృత్యలోతో ఆనందోత్సవలా మధ్య కార్యక్రమం కొనసాగిందన్నారు గెలుపొందిన విద్యర్థులకు ప్రధమ ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు, ఈ సమావేశంలో నాలుగు బ్రాంచుల ప్రిన్సిపాల్స్ వి అలేఖ్య, ఫరహన, అనిత, మమత, జోనల్ కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యమల, శిరీష, వైస్ ప్రిన్సిపాల్స్ అకాడమిక్ డిన్స్, ఏ ఓస్ తదితరులు ఉన్నారు.

# బీసీల బంద్ విజయవంతం చేయాలి

*గూడూరు, అక్టోబర్ 13,ప్రభాత వార్త*



ఈ నెల 18న జరప తలపట్టిన తెలంగాణ బంద్ ను గూడూరు మండలంలో విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ నాయకులు పెదకాసు కుమారస్వామి, కట్ల విష్ణు కోరారు. గూడూరులో సోమవారం ఏర్పాటు చేసిన మండల జేఏసీ సమావేశంలో వారు మాట్లాడారు. బంద్ విజయవంతం కోసం ఒకరోజు ముందు ఈనెల17న మండలంలోని బీసీల విస్తృతస్థాయిసమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి సమావేశానికి బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బీసీ మేధావులు, వృత్తి సంఘాల నాయకులు, బీసీ ప్రజా ప్రతినిధులు, యువతీయువకులు బీసీరైతులు, సమస్త బీసీ ప్రజలు అందరూ హాజరు కావాలని కోరారు. జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ కులాలన్నీ సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానికసంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కోసం మండల వ్యాప్తంగా జరిగే ర్యాలీ, మహాధర్నా, జాతీయ రహదారి దిగ్బంధం, వాణిజ్య, వార్తక, వ్యాపారబంద్ కార్యక్రమాలని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు నూకలసురేందర్, గుర్రపు యాకాంబ్రం, గుండెబోయిన మల్లేష్, నూకల ఉపేందర్, బ్రహ్మాచారీ, దేవేంద్రచారీ, సీరబోయిన కుమార్, మండల ఉపేందర్, రాసమల్ల యాకయ్య, రాంచందర్, గెల్లే సాంబమూర్తి, పాల్గొన్నారు.

# తొట్ల.రాజు యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

*అక్టోబర్ 13 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*



వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు హనుమకొండ గృహ నందు తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్(ఓ.బి.సి)సెల్ ప్రధాన కార్యదర్శి నియమితులైన సందర్భంగా తొట్ల.రాజుయాదవ్ మర్యాదపూర్వకంగా కలువగా ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో సాధించాలని వారుఅన్నారు. తొట్ల.రాజు యాదవ్ కు, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు, శ్రీనివాస్ రెడ్డి మెట్టుగుట్ట చైర్మన్లు, రఘుచందర్, అర్జున్, పిఏసిఎస్ యాదవ్, కుర్ల వెూవాన్, నాగరాజు, బైరి. లింగమూర్తి, దువ్వ. విజయ్, నవీన్ యాదవ్, పెనుకుల. వినయ్ యాదవ రెడ్డి, రాజారావు, స్వామిబషీర్, ంతోష్, కూన. రాజు, జిట్ట సంటి. గౌతమ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా
- అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్ష
- సీజనల్ వ్యాధులపట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్షలోమ్‌లతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యంకొనుగోలు కేంద్రాలఏర్పాట్లను మండలప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు.సీజనల్, వైరల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఫీవర్‌సర్వే చేపట్టాలని, వైద్య పరీక్షలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తుగా సమావేశాలు ఏర్పాటుచేసి వైద్యసిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు.ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాప్యం తగదన్నారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్. వెంకన్న, డిఆర్డీఓ వసంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వసతిగృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలి

-ప్రజావాణి పిర్యాదులను పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో వసతి గృహాల్లో తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి పిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.అనిల్‌కుమార్‌లతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మూడు రోజుల పాటు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్ధిని విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనలో అందించి ఉత్తమ ఫలితాలు వచ్చేవిధంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.




ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుల్లో మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ఎస్.నారాయణ మండల ప్రజాపరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో వివిధ పనులకు సంబందించి పనులకు ఎలాంటి మినహాయింపు లేకుండా బిల్లులను ఇప్పించగలరని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా అడ్మిషన్ పొందిన జిల్లాకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ స్కీం ద్వారా అడ్మిషన్ పొంది వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారని వారికి సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో యాజమాన్యం ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే స్పందించి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత 9ఏళ్లుగా పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ 2021-2022 సంవత్సరం తర్వాత అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి జీతభత్యాలు లేవని వెంటనే వేతనాలు ఇప్పించాలన్నారు. వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న 46ధరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబందిత విభాగానికి పంపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, అధికారులు వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, డాక్టర్ కిరణ్‌కుమార్, దేశిరాంనాయక్, విజయనిర్మల, సురేష్, కృష్ణవేణి, నర్సింహమూర్తి, సబిత, శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, యాదగిరి, పవన్‌కుమార్, రాఘవరెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

-మార్కెట్‌లో తడిసిన మొక్కజొన్నలు

-మార్కెట్‌లో సౌకర్యాలేమితో ఇబ్బందులు పడుతున్న రైతులు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో సోమవారం తెల్లవారుజాము నుండి కురుస్తున్న అకాల వర్షంతో జిల్లాలో మొక్కజొన్నలు తడిసి ముద్దైంది. జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం పంటసరకును తీసుకొస్తే టోకెన్‌లు ఇవ్వరని ముందస్తుగానే రైతులు ఆదివారం రాత్రి తమ మొక్కజొన్నలను విక్రయానికి తీసుక రాగా అకాల వర్షంతో మొక్కజొన్న పంట నీటిపాలైంది. పంట మొత్తం నీటిపాలవడంతో రైతులు లబోదిబో మంటున్నారు.



-మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేక రైతుల ఇబ్బందులు:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్‌కు వచ్చిన రైతులకు అకాల వర్షాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టార్పలిన్‌లను పంపిణీ చేస్తారు. మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ యాజమాన్యం కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం నుండి వచ్చిన టార్పలిన్‌లు సమయానికి అందజేయకపోవడంతో తమ పంట నీటిపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమకూర్చిన సౌకర్యాలను కూడా మార్కెట్ యాజమాన్యం తమకు అందజేయడంలేదని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించుకొని వెళ్లేవరకు అరిగోస పడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. మార్కెట్‌కు మేము కట్టే పన్నులతో మార్కెట్ యాజమాన్యం కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలం చెందారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మార్కెట్ యాజమాన్యం రైతులకు అండగా ఉంటూ అకాల వర్షాల సమయంలో టార్పలిన్‌లు అందజేసి వారికి సహకరించాలని రైతులు కోరుతున్నారు.

## జాతీయ స్థాయి టాలెంటోత్సవ్‌లో ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థిని

-పప్పెట్ షో విభాగంలో విజేతగా నిలిచిన సాత్విక

-మాజీ ఉప రాష్ట్రపతి వెంకటయ్య నాయుడు చేతుల మీదుగా బహుమతి ప్రధానం

కాటారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లో ఆదివారం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టాలెంటోత్సవ్-2025లో కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని కె.సాత్విక తన ప్రతిభ చాటింది. పప్పెట్ షో విభాగంలో విజేతగా నిలిచి మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు, మెడల్, సన్మానం అందుకుంది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 2500మంది విద్యార్థులు పాల్గొన్న జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని సాత్విక విజేతగా నిలవడం పట్ల మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యూకేషన్ ముఖ్య సలహాదారుడు రామ్ కమల్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అకెళ్ల రాఘవేంద్ర, డాక్టర్ రాధాలు ప్రత్యేకంగా అభినందించారు. దేశ వ్యాప్తంగా పట్టణాలలోని ప్రముఖ స్కూల్స్ నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈపోటీల్లో జాతీయ స్థాయిలో సాత్విక విజేతగా నిలిచేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు బిప రావు, అక్బర్, లావణ్యలను, ప్రోత్సహించిన తల్లిదండ్రులు కోమల-కుమార స్వామిలను ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషితలు అభినందించి సన్మానించారు. ఆదర్శ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడం వల్లనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని వారు అన్నారు. కార్యక్రమంలో జాన్సన్ పబ్లికేషన్స్ ఎండి చంద్రశేఖర్, ప్రతినిధులు అనంతలక్ష్మీ, సాయిశాంత్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జిల్లా ప్రజావాణిలో 41 దరఖాస్తులు..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి



ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.